# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

4th ANNIVERSARY CELEBRATIONS
సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక తెలుగు




ట్రంప్ ఫోన్‌తో మోదీ సరెండర్..


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | బుధవారం 04 జూన్, 2025 | సంపుటి : 04 / సంచిక : 123/ పేజీలు : 8 / వెల : రూ.5/-


# త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు

**పోర్టులు, ఫిషింగ్ హార్బర్లను రాష్ట్ర సంపదగా తీర్చిదిద్దాలి..పోర్టులు, ఎయిర్‌పోర్టులు, ఫిషింగ్ హార్బర్లపై సీఎం సమీక్ష**

**వచ్చే ఏడాదికి 4 పోర్టులు, 4 హార్బర్లు సిద్ధం చేయాలి..త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు**

**తొలిదశలో అమరావతి, కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం ఎయిర్‌పోర్టుల నిర్మాణం పూర్తి చేయాలి**


**పీపీపీ విధానంలో రద్దీ మేరకు రాష్ట్ర రహదారుల విస్తరణ చేపట్టనున్నారు..**

**హైవేలతో అన్ని రాష్ట్ర రహదారులను అనుసంధానం చేయాలని సీఎం ఆదేశం**

**మచిలీపట్నం పోర్టు మొదటి దశ పనులు 43.25 శాతం పూర్తి**

**వచ్చే ఏడాది నవంబర్ నాటికి మొత్తం పనులు పూర్తికానున్నాయి..: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు**

పోర్టులు, ఫిషింగ్ హార్బర్లను రాష్ట్ర సంపదగా తీర్చి దిద్దాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.



**అమరావతి:** పోర్టులు, ఫిషింగ్ హార్బర్లను రాష్ట్ర సంపదగా తీర్చిదిద్దాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, ఫిషింగ్ హార్బర్లపై సీఎం సమీక్ష నిర్వహించారు. వచ్చే ఏడాదికి 4 పోర్టులు, 4 హార్బర్లు సిద్ధం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. తొలిదశలో అమరావతి, కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం ఎయిర్‌పోర్టుల నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. పీపీపీ విధానంలో రద్దీ మేరకు రాష్ట్ర రహదారుల విస్తరణ చేపట్టనున్నట్టు వివరించారు. హైవేలతో అన్ని రాష్ట్ర రహదారులను అనుసంధానం చేయాలని సీఎం ఆదేశించారు. మచిలీపట్నం పోర్టు మొదటి దశ పనులు 43.25 శాతం పూర్తికాగా.. వచ్చే ఏడాది నవంబర్ నాటికి మొత్తం పనులు పూర్తికానున్నాయని అధికారులు సీఎంకు వివరించారు. రామాయపట్నం పోర్టు మొదటి దశ పనులు 63.89 శాతం, మూలపేట పోర్టు మొదటిదశ పనులు 46.59 శాతం,

..2వ పేజీలో

# ప్రజల వద్దకే భూ పరిపాలన..

## తెలంగాణలో అమల్లోకి వచ్చిన భూభారతి చట్టం..

**ప్రజల వద్దకే భూ పరిపాలనంటూ రాష్ట్రవ్యాప్తంగా సదస్సులకు శ్రీకారం చుట్టింది తెలంగాణ ప్రభుత్వం. భూములకు సంబంధించిన అన్ని సమస్యలకు భూభారతిలో సమాధానం దొరుకుతుందంటోంది ప్రభుత్వం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ధరణిని బంగాళాఖాతంలో వేసి.. భూభారతిని తెచ్చామంటోంది. ఆగస్టు 15నాటికి భూ సమస్యలు పరిష్కరిస్తామంటోంది.**




భూముల రిజిస్ట్రేషన్‌లో ఇప్పటివరకూ ఒక లెక్క. ఇప్పటి నుంచి ఒక లెక్క అంటోంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. గతంలో ఉన్న ధరణి స్థానంలో నేటి భూ భారతి చట్టం తీసుకొచ్చింది కాంగ్రెస్ సర్కార్. ఇప్పటికే 4 మండలాల్లో భూ భారతి పైలెట్ ప్రాజెక్ట్ నిర్వహించారు. నేటి నుంచి ఈ నెల 20 వరకు ప్రజల దగ్గరకే రెవెన్యూ వ్యవస్థ కదిలి వెళుతుంది. ప్రతి గ్రామంలో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారు అధికారులు. ఆగస్టు 15 నాటికి ఆ సమస్యలను ఉచితంగానే పరిష్కరిస్తారు. దీని కోసం రాష్ట్రంలోని అన్ని మండలాల్లో ట్రైనింగ్ ఇచ్చిన సర్వేయర్లతో సర్వే నిర్వహిస్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2020 అక్టోబర్ 29న ధరణి పోర్టల్ ప్రారంభమయింది. అయితే దీనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ధరణి పోర్టల్‌ను అడ్డం పెట్టుకుని నేతలు.. భూములు ఆక్రమించుకున్నా రంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. మరోవైపు భూతగాదాలు కూడా పెరిగిపోయాయని.. వాటికి సంబంధించిన వివాదాలు గుట్టుగుట్టలుగా పెండింగ్‌లో పడ్డాయంటూ విమర్శలు వచ్చాయి. అలాగే ధరణి పోర్టల్ నిర్వాహణను ప్రైవేటు సంస్థకు ఇవ్వటం వల్ల.. ప్రజలకు సంబంధించిన సమాచారానికి గోప్యత లేకుండా పోయిందని.. దీని వల్ల చాలా అక్రమాలకు ధరణి పోర్టల్ కారణమైందంటూ ఆరోణపలు వెల్లువెత్తాయి. గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాన అజెండాగా మారింది ధరణి పోర్టల్. అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలుపుతామంటూ ఎన్నికల ప్రచారంలో

..2వ పేజీలో




# తుని కేసు రీ-ఓపెన్..?

## క్లారిటీ ఇచ్చిన ఏపీ ప్రభుత్వం..

**ఏపీలో సంచలనం సృష్టించిన తుని కేసులో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కేసును రీ-ఓపెన్ చేసే ఉద్దేశం లేదని స్పష్టం చేసింది. హైకోర్టులో అప్పీల్‌కు వెళ్లడం లేదంటూ క్లారిటీ ఇచ్చింది. రైల్వేకోర్టు ఉత్తర్వులపై అప్పీల్‌కు వెళ్లే యోచనను విరమించుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.**

ఏపీలో సంచలనం సృష్టించిన తుని కేసులో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కేసును రీ-ఓపెన్ చేసే ఉద్దేశం లేదని స్పష్టం చేసింది. హైకోర్టులో అప్పీల్‌కు వెళ్లడం లేదంటూ క్లారిటీ ఇచ్చింది. రైల్వేకోర్టు ఉత్తర్వులపై అప్పీల్‌కు వెళ్లే యోచనను విరమించుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. సున్నితమైన అంశాల్లో అలసత్వం వద్దన్న ప్రభుత్వం... కేసును తిరగదోడే ఉద్దేశం లేదంటూ ప్రకటించింది. అయితే.. తుని కేసును రీ ఓపెన్ చేయనున్నట్లు సోమవారం అధికార వర్గాలు తెలిపాయి.. కేసు తెరపైకొచ్చిన 24 గంటల్లోనే రీఓపెన్ ఆలోచనను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.. సున్నితమైన కేసును తిరగదోడే ఉద్దేశం లేదంటూ చెప్పింది.. ఈ మేరకు అప్పీల్ ఉపసంహరించుకుంటూ ఏపీ సర్కార్ జీవో జారీ

..2వ పేజీలో



### భారీ వర్షాలు.. సమీక్ష నిర్వహించిన
# సీఎం రేవంత్ రెడ్డి

**అనుకున్న సమయానికంటే మందే నైరుతి రుతుపవనాలు తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించాయి. ఈ నేపథ్యంలో భారీ వర్షాలు కురవనున్నాయంటూ ఇప్పటికే వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది.**

**హైదరాబాద్ :** అనుకున్న సమయానికంటే మందే నైరుతి రుతు పవనాలు తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించాయి. ఈ నేపథ్యంలో భారీ వర్షాలు కురవనున్నాయంటూ ఇప్పటికే వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంగళవారం హైదరాబాద్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్ 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే గుర్తించిన 141 వాటర్ లాగింగ్ పాయింట్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ పనుల్లో పురోగతిపై ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. హార్వెస్టింగ్ వెల్స్‌లోకి చేరే వర్షపు నీటిని ఆటోమేటిక్ పంపుల ద్వారా బయటకు పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలంటూ ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి

..2వ పేజీలో

# 85 శాతం ఉద్యోగాలు వారికే..!

## సరికొత్త విధానం ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం

కేంద్ర ప్రభుత్వం మంగళవారం లడఖ్ కేంద్రపాలిత ప్రాంతానికి కొత్త రిజర్వేషన్లు, నివాస విధానాలను ప్రకటించింది. స్థానికులకు 85 శాతం ఉద్యోగాలు, లడఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌లలో మొత్తం సీట్లలో మూడింట ఒక వంతు మహిళలకు రిజర్వ్ చేయబడింది. లడఖ్‌లో ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ, భోటి, పుర్గి భాషలను అధికారిక భాషలుగా చేశారు. స్థానిక ప్రయోజనాలను కాపాడటమే ఈ చర్య లక్ష్యం అని కేంద్రం తెలిపింది. 2019లో జమ్మూ కశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించిన ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత లడఖ్ ప్రజలు తమ భాష, సంస్కృతి, భూమిని కాపాడుకోవడానికి రాజ్యాంగ పరిరక్షణ కోసం నిరసన తెలుపుతున్నారు. ప్రభుత్వం జారీ చేసిన బహుళ నోటిఫికేషన్ల ప్రకారం, ఉద్యోగాలు, స్వయంప్రతిపత్తి మండలులు, నివాసం, భాషలలో రిజర్వేషన్లకు సంబంధించిన విధానాలలో మార్పులు మంగళవారం నుండి అమల్లోకి వస్తాయి. కొత్త నిబంధనలలో భాగంగా యుటిలో 15 సంవత్సరాల పాటు నివసించిన లేదా ఏడు సంవత్సరాల పాటు చదివిన, యుటిలో ఉన్న విద్యా సంస్థలో 10 లేదా 12 తరగతి పరీక్షలకు హాజరైన వారు యుటి కింద లేదా కంటోన్మెంట్ బోర్డు కాకుండా స్థానిక లేదా ఇతర అధికారం కింద ఏదైనా పదవికి నియామకం కోసం లడఖ్ నివాసంగా ఉంటారు. అంతేకాకుండా, కేంద్ర ప్రభుత్వ అధికారులు, అఖిల భారత సేవల అధికారులు, ప్రభుత్వ రంగ సంస్థలు, కేంద్ర ప్రభుత్వ స్వయంప్రతిపత్తి సంస్థ అధికారులు, ప్రభుత్వ రంగ బ్యాంకులు, చట్టబద్ధమైన సంస్థల అధికారులు, కేంద్ర విశ్వవిద్యాలయాలు, కేంద్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన పరిశోధనా సంస్థల అధికారులు,

..2వ పేజీలో



**కేంద్ర ప్రభుత్వం లడఖ్‌కు కొత్త రిజర్వేషన్లు, నివాస విధానాలను ప్రకటించింది. స్థానికులకు 85 శాతం ఉద్యోగాలు కేటాయించారు. లడఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌లలో మూడో వంతు సీట్లు మహిళలకు రిజర్వ్ చేశారు. ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ, భోటి, పుర్గి భాషలు అధికారిక భాషలుగా ప్రకటించబడ్డాయి.**

# తుని కేసు రీ-ఓపెన్..?

**(మొదటిపేజి తరువాయి)** చేసింది. కాగా.. 2016 జనవరి 31న కాకినాడ జిల్లా తునిలో రత్నాచల్ ఎక్స్‌ప్రెస్‌కు నిప్పుపెట్టారు ఆందోళనకారులు. కాపులను బీసీల్లో చేర్చాలంటూ నాడు ముద్రగడ పద్మనాభం ఇచ్చిన పిలుపుతో జరిగిన సభకు వేలాదిగా తరలివచ్చారు. ఆ క్రమంలోనే సభ తర్వాత నిరసనకారులు ఆందోళనకు దిగారు. విశాఖ వైపు వెళ్తున్న రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ బోగీలకు నిప్పుపెట్టారు. పక్కా ప్రణాళిక ప్రకారం పెట్రోల్ బాటిల్స్ తీసుకువచ్చి ట్రైన్ తగలబెట్టారన్న ఆరోపణలున్నాయి. అయితే.. ఈ కేసుపై పలు దశలుగా విచారణ జరిగింది. చివరికి.. 2023 మే 1వ తేదీన విజయవాడ రైల్వే కోర్టు కేసు కొట్టేసింది. ఆ తీర్పుతో మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం, దాడిశెట్టి రాజా సహా మరికొందరికి ఊరట దొరికింది. అయితే కేసులో విచారణ సరిగ్గా జరగలేదని నాడు రైల్వే పోలీసులపై కోర్టు అసహనం వ్యక్తం చేసింది. సరైన ఆధారాలు తమ ముందు ఉంచలేకపోయారంటూ ఆక్షేపించింది. దీంతో ఇప్పుడు మరోసారి ఈ కేసు తెరపైకి వచ్చినా.. 24 గంటలు గడిచేలోపే ప్రభుత్వం రీఓపెన్ చేయాలన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది.




**అంబటి రాంబాబు సంచలన వ్యాఖ్యలు..** కాగా.. ఈ విషయంపై వైసీపీ నేత అంబటి రాంబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. తుని రైలు దహనం కేసును ప్రభుత్వం రీఓపెన్ చేసిందంటూ పేర్కొన్నారు. రైల్వే కోర్టు కొట్టేసిన కేసును హైకోర్టులో అప్పీల్ చేయాలని.. ఏపీ ప్రభుత్వం జీఓ 852 విడుదల చేసిందన్నారు. కాపు ఉద్యమంపై చంద్రబాబుకు కోపం ఎందుకు? ముద్రగడ పద్మనాభంపై ప్రభుత్వానికి కక్ష ఎందుకు?.. జీఓ 852 పై సీఎం చంద్రబాబు సమాధానం చెప్పాలంటూ అంబటి డిమాండ్ చేశారు.

## త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు

**(మొదటిపేజి తరువాయి)** కాకినాడ గేట్‌వే పోర్టు పనులు 29.92 శాతం పూర్తయ్యాయని తెలిపారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ మొదటి దశ నిర్మాణం పనులు 97.72 శాతం, నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 81.17 శాతం, మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 69.20 శాతం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 78.94 శాతం పూర్తయ్యాయని అధికారులకు సీఎంకు తెలిపారు.

## మునగాకుతో కూర, పచ్చడి.. ఎలా తిన్నా సరే..!

### ఆరోగ్యానికి ఎన్ని ప్రయోజనాలో తెలుసా..?

**మునగాకులు చిన్నవైనా.. అందులో దాగిన ఆరోగ్య రహస్యాలు చాలా గొప్పవి. ఈ ఆకులో విటమిన్-ఎ, విటమిన్-సి, విటమిన్-ఇ మెండుగా లభిస్తాయి. విటమిన్-ఎ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. చూపుని మెరుగుపరుస్తుంది. విటమిన్-సి శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఇది శీతల జలుబు వంటి వ్యాధులను నివారించడంలో సహకరిస్తుంది. విటమిన్-ఇ చర్మం మెరుస్తూ ఉండేలా చేస్తుంది. వృద్ధాప్యం త్వరగా రాకుండా చూస్తుంది.**

మునగాకులో కాల్షియం, పొటాషియం, ఐరన్ ఎక్కువగా ఉంటాయి. కాల్షియం ఎముకల ఆరోగ్యానికి చాలా అవసరం. ఇది ఎముకలను బలంగా ఉంచుతుంది. పొటాషియం నాడీ



వ్యవస్థను సమంగా నిర్వహించేందుకు సహాయపడుతుంది. ఐరన్ రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయి పెంచుతుంది. దీని వలన బలహీనత తగ్గుతుంది. ఈ ఆకులో అమైనో ఆమ్లాలు విరివిగా ఉంటాయి. ఇవి శరీర నిర్మాణానికి అవసరమైన ప్రోటీన్ తయారీలో ఉపయోగపడతాయి. కండరాలు బలంగా ఉండేందుకు అమైనో ఆమ్లాలు సహాయపడతాయి. శరీరానికి శక్తిని అందించడంలో ఇవి సహాయంగా ఉంటాయి. మునగాకులో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు శరీరాన్ని లోపల నుండి కాపాడుతాయి. ఇవి సెల్స్ పాడవకుండా చూసుకుంటాయి. ఫ్రీ రాడికల్స్ అనే హానికర పదార్థాలను తక్కువ చేస్తాయి. చర్మం మెరుస్తుంది. వృద్ధాప్యం ఆలస్యంగా వస్తుంది. ఈ ఆకులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఇది శరీరానికి ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది. ఒత్తిడి కారణంగా వచ్చే అనారోగ్య సమస్యలు తగ్గుతాయి. దీర్ఘకాలిక రోగాల నుంచి తక్కువ ప్రమాదంతో బయట పడేందుకు ఇది సహాయపడుతుంది. ఆస్టియో సైట్స్ అనే సమ్మేళనాలు ఈ ఆకులో ఉంటాయి. ఇవి శరీరంలో నొప్పులు, వాపులను తగ్గించడంలో సహాయపడతాయి. గుండెకు సంబంధించిన వ్యాధులు, జాయింట్ నొప్పులు వంటి సమస్యలకు ఉపశమనం లభిస్తుంది. శరీరం తేలికగా అనిపించడానికి మునగాకు ఉపయోగపడుతుంది. క్లోరోజెనిక్ యాసిడ్ అనే పదార్థం ఈ ఆకులో ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది. మధుమేహ బాధితులకు ఇది చాలా ఉపయోగపడుతుంది. ఇది చక్కెర శోషణ వేగాన్ని నియంత్రించగలదు. దీని వలన షుగర్ లెవెల్ నియంత్రణలో ఉంటుంది. మునగాకు అన్నదే ఒక సంపూర్ణ పోషకాహారం. దీనిని కూరల్లో, పచ్చడిలో, సూప్ ల్లో, పౌడర్ రూపంలో కూడా వాడొచ్చు. ప్రతిరోజూ కొద్దిగా మునగాకు తినటం వల్ల శరీరానికి కావలసిన శక్తి, ఆరోగ్యం లభిస్తుంది. దీని వల్ల వ్యాధినిరోధక శక్తి మెరుగవుతుంది. మన శరీరం ఎప్పుడూ ఉత్సాహంగా ఉంటుంది. (NOTE: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

## లిక్కర్ స్కాం నిందితులకు... మరోసారి బిగ్ షాక్

**రాష్ట్రంలో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణంలో నిందితులకు మరోసారి ఎదురుదెబ్బే తగిలింది. ఈ కేసులో ఏడుగురిని సిట్ అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.**

**అమరావతి :** ఏపీ లిక్కర్ స్కాం కేసులో నిందితుల రిమాండ్‌ను విజయవాడ కోర్టు



పొడిగించింది. ఈ కేసులో ఏడుగురు నిందితుల రిమాండ్ ఈరోజుతో (మంగళవారం) ముగిసింది. దీంతో రాజ్ కసిరెడ్డి, సజ్జల శ్రీధర్‌రెడ్డి, చాణక్య, దిలీప్, ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, బాలాజీ గోవిందప్పలను సిట్ అధికారులు కోర్టులో హాజరుపర్చారు. దీంతో ఏడుగురు నిందితులకు ఈనెల 17 వరకు రిమాండ్ పొడిగిస్తూ విజయవాడ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే లిక్కర్ కేసు నిందితుల రిమాండ్ పొడిగింపు సమయంలో సీబీఐ కోర్టు న్యాయాధికారి కీలక వ్యాఖ్యలు చేశారు. రిమాండ్ పొడిగింపునకు ఇంతమంది అవసరమా అంటూ డిఫెన్స్ న్యాయవాదులను న్యాయమూర్తి ప్రశ్నించారు. కోర్టుకు వచ్చిన నిందితుల కోసం వారి కుటుంబ సభ్యులు, వైసీపీ నాయకులు తరలివచ్చారు. నిందితులను కోర్టులో హాజరుపరచగానే వీరంతా కూడా లోపలకు ప్రవేశించారు. ఈ క్రమంలో న్యాయమూర్తి ఘాటుగా స్పందించారు. సాఫీగా రిమాండ్ పొడిగింపు జరిగే దాని కోసం ఇంత హడావిడి అవసరమా అంటూ ప్రశ్నించారు. ఇదే జరిగితే ఇప్పటి వరకు తెరిచి ఉన్న తలుపులు మూసుకుపోతాయంటూ సీబీఐ కోర్టు న్యాయాధికారి వ్యాఖ్యానించారు. ఇక.. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే అరెస్ట్ చేసిన ఏడుగురు నిందితులను కూడా పలు దఫాలుగా కస్టడీలోకి తీసుకుని విచారించింది సిట్. ఈ కేసులో ప్రధాన నిందితుడు కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి మొదట వారం రోజుల పాటు కస్టడీలోకి తీసుకుని విచారించారు సిట్ అధికారులు. అనంతరం జగన్ మోహన్ రెడ్డి అత్యంత సన్నిహితంగా వెలిగిన ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలను సిట్ ఆఫీసర్స్ అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో ఈ ముగ్గురితో పాటు మరోసారి కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డిని కస్టడీకి ఇవ్వాలని కోర్టులో పిటిషన్ వేశారు. ఇందుకు కోర్టుకు కూడా అనుమతించింది. నలుగురు నిందితులను రెండు రోజుల పాటు సిట్ అధికారులు కస్టడీలోకి తీసుకుని పలు దఫాలుగా విచారించారు. ఈ నలుగురు చుట్టూనే మద్యం వ్యవహారం మొత్తం నడిచినట్లు ఇప్పటికే సిట్ అధికారులు నిర్ధారణకు వచ్చారు. ఎలా విచారణ చేసినా, ఏ వైపు నుంచి మొదలు పెట్టినా కూడా మద్యం కుంభకోణంలో ప్రధానంగా వీరి పాత్ర ఉన్నట్లు చెబుతున్నారు. వీరి వెనక ఉన్న అసలు బాస్ ఎవరున్నారనే దానిపై నిర్ధారణకు వచ్చిన సిట్... అతనికి సంబంధించిన వివరాలను సేకరించే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో మరో వారం పది రోజుల్లోనే మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి మరిన్ని అరెస్ట్ జరిగే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం వీరి రిమాండ్ ముగియడంతో కోర్టులో హాజరుపర్చగా.. 17 వరకు రిమాండ్ పొడిగిస్తూ కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో ఈ ఏడుగురు నిందితులను సిట్ అధికారులు తిరిగి విజయవాడ జిల్లా జైలుకు తరలించారు.

## 85 శాతం ఉద్యోగాలు వారికే..!

**(మొదటిపేజి తరువాయి)** మొత్తం 10 సంవత్సరాల పాటు యుటిలో పనిచేసిన పిల్లలు కూడా నివాసానికి అర్హులు.

# ప్రజల వద్దకే భూ పరిపాలన..

**(మొదటిపేజి తరువాయి)**

హామీ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. అన్నట్టుగానే అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి పోర్టల్ నిర్వాహణను నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్‌కి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ధరణి పోర్టల్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించేందుకు ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది. ఇక ధరణి పోర్టల్?కి భూభారతి పోర్టల్?కు నక్కకు నాగలోకానికి ఉన్నంతా తేడా ఉందన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. భూ భారతితో రెవెన్యూ సమస్యల పరిష్కారం దిశగా నడుస్తున్నామన్నారు. జూన్ 20 తేదీ వరకు రెవెన్యూ వ్యవస్థే గ్రామాలకు వెళ్లి భూ సమస్యలు పరిష్కరిస్తుందన్నారు. 18 రాష్ట్రాల్లో అధ్యయనం చేసి భూభారతిని తీసుకువచ్చామన్న పొంగులేటి వచ్చే ఎన్నికల్లో భూభారతి చట్ట తమ ప్రభుత్వానికి రెఫరెండమని స్పష్టం చేశారు.




**20 వరకు సదస్సులు..** భూభారతి అమలులో భాగంగా ఈ నెల 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోంది ప్రభుత్వం. తహసీల్దార్‌తో కూడిన బృందం గ్రామాల్లోకి వెళ్లి భూసమస్యలపై దరఖాస్తులు స్వీకరించి, పరిష్కరిస్తుంది. పైలట్ ప్రాజెక్ట్ చేపట్టిన మండలాల్లో 55 వేల దరఖాస్తులు వస్తే.. అందులో 60శాతానికి పైగా పరిష్కరించామని చెప్తోంది ప్రభుత్వం. భూముల రిజిస్ట్రేషన్ సమయం లో డాక్యుమెంట్లతోపాటు సర్వే మ్యాపును జతపరుస్తోంది. రెండు, మూడు నెలల్ల 6వేల మంది సర్వేయర్లను నియమిం చి.. రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామంటోంది.

## భారీ వర్షాలు.. సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి

**(మొదటిపేజి తరువాయి)** రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదలకు సంబంధించి కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మానిటరింగ్ చేసేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. వర్షాలు పడినప్పుడు హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్, ఇతర సమస్యలు తలెత్తకుండా పోలీస్, ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్ఎంసీ విభాగాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ నాలుగు విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అసంపూర్తిగా ఉన్న నాలాల పూడికతీత పనులు వీలైనంతగా త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆయన కోరారు.

## ఏపీ కేబినెట్ భేటీ.. ఎప్పుడంటే..

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ భేటీ కానుంది. ఈ కేబినెట్‌లో పలు కీలక అంశాలు చర్చించే అవకాశముందని తెలుస్తోంది.**

**అమరావతి :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ భేటీ కానుంది. బుధవారం ఉదయం 11. 00 గంటలకు వెలగపూడిలోని సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. ఈ భేటీలో రాజధాని అమరావతి నిర్మాణంపై చర్చించనున్నారు. అలాగే అమరావతిలో నిర్మించే జీఏడీ టవర్ టెండర్లకు కేబినెట్ అమోదం తెలపనుంది. ఇక హెచ్‌వోడీ నాలుగు టవర్ల టెండర్లకు సైతం కేబినెట్ అమోదించనుందని తెలుస్తుంది. మరోవైపు రాజధాని అమరావతి ప్రాంతంలో రెండో దశలో 44 వేల ఎకరాల భూమి సేకరించే అంశాన్ని సైతం ఈ సమావేశంలో చర్చించి.. ఆమోదించే అవకాశమున్నట్లు సమాచారం. అలాగే అమరావతిలో 5 వేల ఎకరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణానికి కేబినెట్ అమోదం తెలపనుంది. 2,500 ఎకరాల్లో అంతర్జాతీయ స్పోర్ట్స్ కాంపెక్స్, మరో 2,500 ఎకరాల్లో స్మార్ట్ ఇండస్ట్రీ హబ్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలుస్తోంది. వివిధ సంస్థలకు భూ కేటాయింపులకు సంబంధించి అమోదం తెలపనుంది. ఇక తల్లికి వందనంపై కేబినెట్‌లో చర్చించే అవకాశం ఉంది. అదే విధంగా కూటమి సర్కార్ ఏడాది పాలనపై ప్రత్యేక చర్చ జరగనుంది. జూన్ 21వ తేదీన వైజాగ్‌లో జరిగే అంతర్జాతీయ యోగా డేపై చర్చించనున్నారు. జూన్ 5వ తేదీన జరిగే ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంపై చర్చించనున్నారు. ఇంకోవైపు 48వ సీఆర్డీఏ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో రాజధాని అమరావతికి సంబంధించిన పలు కీలక నిర్ణయాలు తీసుకున్న సంగతి తెలిసిందే. అదీకాక రాజధాని అమరావతికి మరికొన్ని వేల ఎకరాల భూమి అవసరమవుతుందని ప్రభుత్వం భావిస్తుంది. ఆ క్రమంలో ఆ సేకరణకు సంబంధించిన అంశాలు ఈ కేబినెట్ భేటీలో ఒక కొలిక్కి వచ్చే అవకాశముందని తెలుస్తోంది.

## ట్రంప్ ఫోన్‌తో మోదీ సరెండర్..

### కాల్పుల విరమణపై రాహుల్ కీలక వ్యాఖ్యలు

**బీజేపీ నేతలకు మాత్రం ఇండిపెండెన్స్ సమయం నుంచి లొంగుబాటు లేఖలు రాయడం అలవాటని రాహుల్ గాంధీ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ లొంగిపోదని చెప్పారు. గాంధీ, నెహ్రూ, సర్దార్ పటేల్ లొంగిపోయే వ్యక్తులు కారని, సూపర్ పవర్‌లను ఎదిరించి పోరాటం చేశారని అన్నారు.**



**భోపాల్:** ఆపరేషన్ సిందూర్ కొనసాగుతున్న సమయంలో కాల్పుల విరమణకు అంగీకరించడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఫోన్‌కాల్ రాగానే ప్రధాని నరేంద్ర మోదీ సరెండర్ అయ్యారని ఆరోపించారు. భోపాల్‌లోని రవీంద్ర భవన్‌లో మంగళవారం నాడు జరిగిన పార్టీ సదస్సులో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, బీజేపీ-ఆర్ఎస్ఎస్ నేతలపై చిన్న ఒత్తిడి వచ్చినా సరే భయపడి పారిపోతారని అన్నారు. ట్రంప్ అక్కడి నుంచి ఫోన్ చేసి 'నరేందర్... సరెండర్' అన్నారు. దీంతో ఇక్కడ నరేంద్ర మోదీ 'ఎస్ సర్' అనేశారని రాహుల్ మండిపడ్డారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 1971 సంక్షోభంలో నిర్ణయాత్మక వైఖరి ప్రదర్శించారని రాహుల్ గుర్తుచేశారు. 1971లో అమెరికా సెవెన్త్ ఫ్లీట్ వచ్చినప్పుడు, నేను ఏమి చేయాలో అదే చేస్తానంటూ ఇందిరాగాంధీ చెప్పారని అన్నారు. కానీ ఆర్ఎస్ఎస్, బీజేపీ నేతలకు మాత్రం ఇండిపెండెన్స్ సమయం నుంచీ లొంగుబాటు లేఖలు రాయడం అలవాటని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ లొంగిపోదని చెప్పారు. గాంధీ, నెహ్రూ, సర్దార్ పటేల్ లొంగిపోయే వ్యక్తులు కారని, సూపర్ పవర్‌లను ఎదిరించి పోరాటం చేశారని చెప్పుకొచ్చారు.

**అమెరికా మధ్యవర్తిత్వం ఉత్తదే: ఎంఈఏ**

కాగా, ఇండియా-పాక్ మధ్య కాల్పుల విరమణకు ఎవరూ మధ్యవర్తిత్వం చేయలేదని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇటీవల వివరణ ఇచ్చింది. ఇరుదేశాల డీజీఎంఏలు నేరుగా చర్చించి కాల్పుల విరమణకు నిర్ణయించినట్టు ఎంఈఏ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన మే 7 నుంచి.. కాల్పుల విరమణ జరిగిన మే 10 వరకూ కేవలం మిలటరీ పరిస్థితిపైనే భారత్, అమెరికా మధ్య సంభాషణలు జరిగాయే కానీ, సుంకాల అశం ఎక్కడా ప్రస్తావనకు రాలేదన్నారు.

## ప్రశాంత్ కిషోర్‌పై పరువునష్టం కేసు

**అశోక్ చౌదరి తన కుమార్తెకు లోక్‌సభ సీటు సంపాదించేందుకు కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్‌కు డబ్బులు ఇచ్చారంటూ ప్రశాంత్ కిషోర్ ఆరోపించినట్టు తెలుస్తోంది.**

**పాట్నా:** ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిషోర్ లీగల్ చిక్కుల్లో పడ్డారు. ఆయనపై బీహార్ మంత్రి, జేడీయూ సీనియర్ నేత అశోక్ చౌదరి మంగళవారంనాడు పరువునష్టం కేసు వేశారు. అశోక్ చౌదరి తన కుమార్తెకు లోక్‌సభ సీటు సంపాదించేందుకు కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్‌కు డబ్బులు ఇచ్చారంటూ ప్రశాంత్ కిషోర్ ఆరోపించినట్టు తెలుస్తోంది. దీనిపైనే చౌదరి పరువునష్టం కేసు వేశారు. చౌదరి కుమార్తె శాంభవి లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) సమస్తిపూర్ రిజర్వ్‌డ్ నియోజకవర్గం ఎంపీగా ఉన్నారు. ప్రశాంత్ కిషోర్ తనపైన, తన కుమార్తె పైన అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడంతో లీగల్ నోటీసు పంపానని, ఆయన పంపిన సమాధానం సంతృప్తికరంగా లేదని, ఆయనకు ఎలాంటి పశ్చాత్తాపం లేదని చాలా స్పష్టంగా తేలిందని చౌదరి చెప్పారు. అందుకే లీగల్ చర్యలకు దిగినట్టు తెలిపారు. చిరాగ్ పాశ్వాన్‌కు తాను డబ్బులిచ్చినట్టు ప్రశాంత్ కిషోర్ నిరూపించడం కానీ, తన ఆరోపణలను ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పడం కానీ చేయాలని అన్నారు. దీనిపై అవసరమైతే సుప్రీంకోర్టు వరకూ వెళ్తానని చౌదరి స్పష్టం చేశారు. ప్రశాంత్ కిషోర్ ఇంతకుముందు పోల్ స్ట్రాటజిస్ట్‌గా జేడీయూతో కొద్దికాలం పనిచేశారని, పొలిటికల్ ట్రేడర్‌గా డబ్బులు తీసుకుని ఆయన పలు పార్టీలకు సేవలందించారని చౌదరి గుర్తుచేశారు. అయితే తాము మాత్రం పూర్తిగా రాజకీయాల్లో ఉన్నామని, తాను రెండో తరం పొలిటీషియన్‌నని చెప్పారు. తన కుమార్తె అతి చిన్న వయస్సులో ఎంపీ అయ్యారని అన్నారు. దళిత అమ్మాయికి ఇలాంటి గౌరవం దక్కడం ప్రశాంత్ కిషోర్ జీర్ణించుకోలేకపోతున్నారని చెప్పారు. చౌదరి తండ్రి మహావీర్ చౌదరి తండ్రి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంత్రిగా పనిచేశారు.

## ఏడాది పాలనలో సంక్షేమం, అభివృద్ధే గీటురాయి

**వేల కోట్ల నిధులతో అభివృద్ధి పరుగులు..మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి**

**మాచర్ల జూన్ 03 సూర్య న్యూస్ :** కూటమి ప్రభుత్వం 365 రోజుల పాలనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రజా క్షేమం, సంక్షేమం,







అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని మాచర్ల నియోజకవర్గం శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మంగళ వారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ 365 రోజుల పాలనలో నియోజక వర్గ పరిధిలో 360 డిగ్రీస్ లో నభూతో నభవిష్యతి అన్నట్లు అభివృద్ధిని ప్రజలు చూశారని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఏడాది పాలనలో వేల కోట్ల నిధులు కేటాయించి మాచర్ల నియోజకవర్గాన్ని ఆధునీకరిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

**రూ. 178 కోట్లతో ప్రధాన రహదారులు ఆధునికరణ...** గత రాక్షస పాలనలో మాచర్ల నియోజకవర్గం ఎటువంటి అభివృద్ధిని నోచుకోలేదని ఎమ్మెల్యే జూలకంటి విమర్శించారు. ఎక్కడ చూసినా ప్రధాన రహదారులు గుంటల మయంగా మారి, ప్రజా రవాణా దుర్భరంగా తయారైందని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెనువెంటనే దాదాపు రూ.175 కోట్ల నిధులతో నియోజకవర్గంలో ప్రాథమికంగా ప్రధాన, ప్రధాన రహదారులను కలిపే అంతర్గత రోడ్లను అభివృద్ధి చేశామని ఆయన పేర్కొన్నారు. అంతేకాక గ్రామీణాభివృద్ధికి పెద్ద పేట వేస్తూ.., రూ 16 కోట్లతో సీసీ రోడ్లను నిర్మించామని ఆయన వివరించారు.

**తాగునీటికే అగ్రతాంబూలం..!...** జల జీవన మిషన్ ద్వారా నియోజకవర్గంలో మారుమూల తండాలకు సైతం శుద్ధ జలాలను అందించే లక్ష్యంతో రూ. 600 కోట్లు, మాచర్ల పట్టణ తాగునీటి అవసరాలకై అమృత స్కీం ద్వారా రూ.117 కోట్లు నిధులను కూటమి ప్రభుత్వం కేటాయించిందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఇంటికి కుళాయి ద్వారా శుద్ధ జలాలను అందించే ఆశయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు.

**అత్యున్నత ప్రమాణాలతో విద్యకు మౌలిక సదుపాయాలు..!...** నియోజకవర్గంలో విద్యాలయాల్లో మౌలిక వసతులు పెంపొందించి, నూతన భవనాల నిర్మాణాలకు కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను కేటాయించిందని ఎమ్మెల్యే జూలకంటి ఉద్ఘాటించారు. నియోజకవర్గ పరిధిలోని రూరల్ మండలం తాళ్లపల్లి నందు రూ. 25 కోట్ల తో నూతనంగా కేంద్రీయ విద్యాలయం నిర్మాణం, కారంపూడి, దుర్గి, వెల్దుర్తి మండటాల్లో కస్తూర్బా గాంధీ గిరిజన బాలికల పాఠశాల, మోడల్ స్కూల్స్ నందు నూతనంగా అదనపు భవనాలు, వసతి గృహాలకు రూ. 8 కోట్ల నిధులను కేటాయించడం జరిగిందని ఆయన వివరించారు. ప్రభుత్వ విద్యకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ఏపీ సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ అహర్నిశలు పాతుపడుతున్నారని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

**వ్యవసాయం, పాడి పరిశ్రమకు సముచితస్థానం..!...** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఏడాదిలో నియోజకవర్గం లో వ్యవసాయం, పాడి పరిశ్రమకు సముచిత స్థానం కల్పించిందని ఎమ్మెల్యే జూలకంటి వెల్లడించారు. ఎన్ఎస్పీ కాలువ పూడిక తీత పనులకు రూ. 4 కోట్ల 50 లక్షలు, నియోజకవర్గ పరిధిలో దాదాపు రూ. 3 కోట్లతో 125 మినీ గోకులాలకు ఖర్చు చేయగా.. రూ. 18 లక్షలు విలువచేసే వ్యవసాయ యంత్ర పరికరాలను రైతులకు అందజేసినట్లు ఆయన చెప్పారు. అలానే రైతుకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకుంటూ రైతును ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వ అనేక సంస్కరణలు తీసుకొస్తుందని ధీమా వ్యక్తం చేశారు.


**శిఖరాగ్రంలో సంక్షేమం..!..** కూటమి ప్రభుత్వం ఈ ఏడాది పాలనలో మాచర్ల నియోజకవర్గంలో దాదాపు 41 వేల 749 మంది అర్హులకు రూ. 235 కోట్ల, 32 లక్షల, 82 వేలు పంపిణీ చేసి.., ఆదుకుందని ఎమ్మెల్యే జూలకంటి వివరించారు. అలానే సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 5 కోట్లను ఆపదలో ఉన్న వారికి వైద్య ఖర్చులు నిమిత్తం అందజేసినట్లు ఆయన వెల్లడించారు. అర్హులైన అన్నీ వర్గాలకు వారికి ఆర్థిక ఊతాన్ని ఇచ్చేందుకు వృక్తి గత రుణాలు, మహిళా సాధికారితకు కుట్టు మిషన్ల పంపిణీ వంటి కార్యక్రమాలకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఆయన వివరించారు.

**పర్యటకాభివృద్ధికి ఊతం..!..** పర్యటకంగా వెనకబడ్డ నాగార్జున సాగర్ కు జవసత్వాలను తీసుకొచ్చేందుకు నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయల ఎంతో కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే జూలకంటి వివరించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.25 కోట్లు మంజూరయ్యేలా ఆయన చొరవ చూపారన్నారు. బౌద్ధ వారసత్వం, సాంస్కృతిక చిహ్నాలను సుసంపన్నం చేస్తూ పర్యాటకంగా ఆదాయం పెంచడాన్ని కూటమి ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోందని చెప్పారు. వెనకబడ్డ ఎగువ పల్నాడు పర్యాటకంగా ప్రగతిని సాధిస్తే..,యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆయన పేర్కొన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పెద్ద ఎత్తున నిధులను తీసుకొచ్చి మాచర్ల నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధికి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కట్టుబడి పని చేయడం నియోజకవర్గ ప్రజలు అదృష్టంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి హర్షం వ్యక్తం చేశారు.

## మూడు సెంట స్థలం ఇవ్వాలి: సిపిఐ

**కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి**

**గోనెగండ్ల జూన్ 03 సూర్య న్యూస్:** మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో అర్హులైన పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు ,పట్టణాల్లో రెండు సెంట్లు నిరుపేదలకు ఇళ్ల స్థలాలు



ఇవ్వాలని స్థానిక తహసిల్దార్ కుమారస్వామికి వినతిపత్రం అందజేశారు.అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభావం ఇచ్చిన హామీల్లో గ్రామీణ గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట స్థలం పట్టణాల్లో రెండు సెంట్లు స్థలం ఇవ్వాలని రైతులకు అన్నదాత సుఖీభవ పథకం తల్లికి వందనం నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు హామీలు నెరవేర్చకపోతే సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మద్దిలేటి నాయుడు, పాల్గొన్నారు.

### పాత్రికేయుడు ముసుగులో విచ్చలవిడిగా

# అక్రమ ఇసుక దందా..!

**ట్రాక్టర్ ఓనర్లతో నెలకు 30 వేలు వసూల్..!**

**ప్రభుత్వ ఆదాయానికి గండి..సంబంధిత అధికారులు కు తెలిసిన కూడా మౌనం ఎందుకో..!**

**పెద్దకడబూర్ జూన్ 03 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని కమ్మలు దీన్నే జాలవడి సమీపంలో ఉన్న వంకా వాగుల్లో ఇసుకను కొందరు అక్రమ ట్రాక్టర్ ప్రతిరోజు రాత్రి, పగలు, ట్రాక్టర్లతో అక్రమంగా ఇసుకను తోడేస్తున్న ఇటు రెవెన్యూ అటు మైనింగ్ అధికారులు ఏం మాత్రం పట్టించుకోవడంలేదని గ్రామంలో పలు విమర్శలు వినిపిస్తున్నాయి.ముఖ్యంగా జాలవడి గ్రామంలో ఓ పాత్రికేయుడు ముసుగులో ఇసుక దందా నడుపుతున్నాడని గ్రామంలో ఎవరైనా సరే ట్రాక్టర్లతో ఇసుక తీసుకోవాలంటే ప్రతి ట్రాక్టర్లకు 30వేలు చొప్పున మామూలు ఇస్తేనే ఇసుకను గ్రావెల్ను తోలిస్తున్నాడట్టు లేదంటే పోలీసులు చేత కేసులో నమోదు చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆ గ్రామ పాత్రికేయుడు ముసుగులో పోలీసులు అండదండలు ఉండడంతో చెలరేగి పోతున్నాడని విమర్శలు గ్రామంలో బలంగా వినిపిస్తున్నాయి.ఇసుక అక్రమా త్రవ్వకాలు వల్ల భూగర్భ జలాలు అండగట్టిపోతున్నాయని ఎండాకాలంలో




నీరు లేక ప్రజలలాడిపోతుంటే అక్రమ ఇసుక రావణలను అరికట్టాల్సిన అధికారులు మరియు ప్రజా సమస్యలు పరిష్కరించే పాత్రికేయుడు ముసుగులో ఈ విధంగా మామూళ్లకు అలవాటుపడే సహకరిస్తే ఎలా అంటూ అక్రమంగా తరలిస్తున్న ఇసుక రావణకు అరికట్టే వారే లేరా అంటూ పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కమ్మలుదిన్నె జాలవడి గ్రామాలలో అక్రమంగా ఇసుక గ్రావెల్ తరలిస్తున్న డాక్టర్ పై దాడులు దాడులు చేసి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసి తగు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైనా స్థానిక ఎస్సై స్పందించి అక్రమంగా తరలించే ట్రాక్టర్ల పై అలాగే పాత్రికేయుడు ముసుగులో నడిపిస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**దేశ అభ్యున్నతికి, నవ సమాజ నిర్మాణానికి ప్రజలు పట్టం కట్టిన రోజుని**

## పండుగల ఘనంగా నిర్వహించుకుందాం

**గుంతకల్లు నియోజకవర్గం జనసేన బాధ్యుడు వాసగిరి మణికంఠ**

**గుంతకల్లు జూన్ 03 సూర్య న్యూస్ :** నియోజకవర్గ జనసేన నేత వాసగిరి మణికంఠ మాట్లాడుతూ జూన్ 4వ తేదీన కూటమి ప్రభుత్వం (జనసేన-టీడీపీ-బీజేపీ)ఘన విజయం సాదించి సరిగ్గా 1 సంవత్సర కాలం పూర్తవుతుంది. జగనాసురుడి 5 సంవత్సరాల రాక్షస పాలనకు విసిగిపోయిన ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు నాడు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నడుంబిగించారు. ఆయన సంకల్పానికి నారా చంద్రబాబు జట్టుగా, నరేంద్ర మోడీ అండ - దండ తోడై అనేక ఉద్యమాలు, పోరాటాలు మరి ముఖ్యంగా జనసేన పార్టీ చేసిన త్యాగాల ఫలితంగా 04 జూన్, 2024న ప్రజలందరి ఆశీర్వాదంతో వైసీపీని '11' సీట్లతో అతఃపాతాళానికి తొక్కి కూటమి ప్రభుత్వం '164'



సీట్లతో ఘనవిజయం సాధించింది. ముఖ్యంగా దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా జనసేన పార్టీ 21/21 సీట్లను గెలిచి 100% స్ట్రైక్ రేట్ తో ప్రతి ఒక్క వీరమహిళ, జనసైనికుడు సగర్వంగా తలెత్తుకునేలా కొణిదెల పవన్ కళ్యాణ్ వేసిన వ్యూహాలతో చరిత్రపుటల్లో నిలిచిపోయే విజయాన్ని సాధించుకున్నాం అన్నారు. అందువలన జనసేన పార్టీ అధినేత, ఆంధ్ర రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రేపు అనగా జూన్ 4న "సుపరిపాలన మొదలయ్యి ఏడాది - పీడ విరగడై ఏడాది" అని ఒక పండుగ వాతావరణాన్ని ప్రతిబించేలా సంక్రాంతి - దీపావళి కలబోసిన రీతిలో ఎన్డీఏ కూటమి నాయకులందరం కలిసికట్టుగా ముగ్గుల పోటీ మరియు బాణాసంచా కాల్చేలా గుంతకల్లు నగరంలో సంబరాలు నిర్వహించాలని తలిచాము.కావున కూటమి పాలన మొదలై సంవత్సర కాలం పూర్తి చేసుకున్న తరుణంలో రాష్ట్రానికి దక్కిన మహర్దశకు ప్రతీకగా ఈ రోజు ఉదయం రంగవల్లులతో మన ముంగిళ్లను అలంకరించి, సాయంత్రం దీపాలను వెలిగించి సంక్రాంతి - దీపావళి కలబోసిన వేడుకను గుంతకల్లు నియోజకవర్గ వ్యాప్తంగా వీరమహిళలు, జనసైనికులు ఎన్డీఏ కూటమి శ్రేణులు జరుపుకుంటూ జయప్రదం చేయాలని అలాగే మీరు చేసిన కార్యక్రమం విస్తృతంగా సోషల్ మీడియాలో డిజిటల్ క్యాంపెయిన్ చేయాలని కోరుతున్నామన్నారు.

**రేషన్ సరుకుల పంపిణీలో రాష్ట్రంలో**

## కర్నూలు జిల్లా ప్రథమ స్థానం

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు జూన్ 03సూర్య న్యూస్:** రేషన్ సరుకుల పంపిణీ లో రాష్ట్రం లో కర్నూలు జిల్లా ప్రథమ స్థానం లో ఉందని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు.జూన్ రెండవ తేదీ నాటికి ఎఫ్ పి షాపుల ద్వారా 2,42,975 మంది కార్డుదారులకు రేషన్ సరుకులు పంపిణీ చేసి రాష్ట్రంలో కర్నూలు జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని కలెక్టర్ తెలిపారు.ఎండియూ రేషన్ వాహనాల ద్వారా ఏప్రిల్ నెలలో రెండవ తేదీ నాటికి 1,10,574 మందికి, మే నెలలో




రెండవ తేదీ నాటికి 1,29,218 కార్డుదారులకు రేషన్ సరుకులు పంపిణీ చేయగా ఈ నెలలో రేషన్ షాపుల ద్వారా 2,42,975 మంది కార్డుదారులకు రేషన్ సరుకులు పంపిణీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. గతంతో పోలిస్తే ఈ నెలలో రెట్టింపు కార్డుదారులకు ఎఫ్ పి షాపుల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ జరిగిందని కలెక్టర్ తెలిపారు.

## నేడే ఆలూరులో వెన్నుపోటు దినం

**కార్యకర్తలు,నాయకులు తరలి రావాలి**

**ఎమ్మెల్యే విరుపాక్షి, జిల్లా వైకాపా మహిళా అధ్యక్షురాలు శశికళ కృష్ణమోహన్ పిలుపు**

**ఆలూరు (రూరల్) జూన్03 సూర్య న్యూస్:** వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నేడు ప్రభుత్వ వైఫల్యాల్యాలను ఎండగడుతూ తలపెట్టిన వెన్నుపోటు దినోత్సవం నిరసన కార్యక్రమానికి కర్నూ లు జిల్లా లోని ప్రతి నియో జవర్గంలోని కార్య కర్తలు , నాయకులు పెద్ద ఎత్తున నాయకులు మహిళలు హాజరై జయప్రదం చేయాలని ఆలూ రు ఎమ్మెల్యే బి.విరుపాక్షి, వైసీపీ జిల్లా







మహిళ అధ్యక్షురాలు కురువ శశికళకృష్ణ మోహన్ పిలుపునిచ్చారు.ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం జరుగుతుందన్నారు.ఈ నిరసనలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఇచ్చిన హామీలు ఇంతవరకు అమలుచేయాలేదని అన్నారు.మహిళలకు ఉచిత ఆర్ టీసీ బస్ ప్రయాణం హామీ ఏమైందనీ,సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను కూటమి ప్రభుత్వం దగా చేసిందన్నారు. ప్రజాదరణ కోల్పోయిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వెన్నుపోటు పొడిచిందన్నారు.రాబోయే కాలంలో ఇది ఇలానే కొనసాగితే ప్రజలే కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని మండిపడ్డారు.

# అనుకున్నది ఒక్కటి అయినది ఒక్కటి

**పవర్ ప్రజెంటేషన్ ఆత్మ స్తుతి పరనింద మాత్రమే...నూతన కార్యవర్గం లో కూటమి నాయకుల అసహనం**

**నెల్లూరు బ్యూరో జూన్ 03 సూర్య న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా కావలి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కృష్ణారెడ్డి అట్టహాసంగా చేసిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఆత్మస్తుతి పరనింద గా మిగిలిపోయింది. మేధావులు,వివిధ పార్టీ నేతలు,స్వచ్ఛంద సంస్థలు పాల్గొని గత ఐదేళ్లలో జరిగిన సంఘటనల గురించి విశ్లేషిస్తారు అని వారం రోజులుగా ఊదర కొట్టిన టీడీపీ మీడియా నేటి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఏకపాత్రాభినయం తో నివ్వెర పోయారు.బ్రహ్మాండం విరిగి మీద





పడుతున్నట్టు గత కొన్ని రోజులుగా ఇచ్చిన బిల్డప్ తుస్సు మనడం కొసమెరుపు.శిలా ఫలకం కూల్చివేత తప్పే అయినప్పటికీ 307 కేసు ఎందుకు పెట్టారో కూల్చివేతకు హత్యాయత్నం కేసుకు సంబంధం ఏంటో నేటి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి జవాబు ఇవ్వలేక తప్పించుకున్నారని టీడీపీ సీనియర్లు అనుకోవడం గమనార్హం.దానికి తోడు ఎమ్మెల్యే సడుగుడు సుకుమార్ రెడ్డి గత ఐదేళ్లలో జరిగిన వాటికి ప్రధాన సూత్రధారి ఐతే ఆయన ప్రెస్మెట్ ను చూపించడం టీడీపీ శ్రేణులకు కాలిపోయిందట .అమృత్ పథకం 57 కోట్లు టీడీపీ సానుభూతి పరుడు అయిన వ్యక్తే కాంట్రాక్టర్ కావడం తో మాజీ ఎమ్మెల్యే పై ఏమి మాట్లాడాలో తెలియక నేటి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి తడబడిన వైనం అందరూ గమనించారు.కాంట్రాక్టర్, అధికారులు చేసిన పనులకు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డికి రుద్దాలనుకోవడం సుకుమార్ రెడ్డి రాసిన స్క్రిప్ట్ గా భావిస్తున్నారు.సుకుమార్ రెడ్డి కబంధ హస్తాల్లో కి వెళ్ళిపోయిన నేటి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఆయన ట్రాప్ లో పడినట్లే అని వ్యాఖ్యానాలు పట్టణంలో వినిపిస్తున్నాయి.6 నెలలకో సారి గత ప్రభుత్వ హయంలో జరిగిన బండారం బయట పెట్టడం ఏంటని అందరూ నవ్వుకుంటున్నారు. దమ్ముంటే అన్నీ చెప్పి నిరూపించాలి కానీ ఇలా ఫ్లాప్ షో చేయటం ఏంటో అని పురజనులకు సందేహం కలిగించింది.ఇక మున్సిపల్ ఎన్నికలు కోర్ట్ ద్వారా స్టే తెచ్చింది చౌదరిపాలెం టీడీపీ వారే ఐతే ప్రతాప్ రెడ్డి మున్సిపల్ ఎన్నికలు అపాడనే బురద జల్లుడు హాస్యాస్పదంగా ఉంది.విలువలతో కూడిన రాజకీయాలు,అభివృద్ధి తో కూడిన అంటూ పదేపదే నీతులు వల్లించే నేటి ఎమ్మెల్యే కింద స్థాయిలో తన గురించి కేడర్ ఏమనుకుంటున్నారో తన వ్యక్తిగత సర్వే టీం ల ద్వారా తెలుసుకుంటే బాగుంటుంది అని కావలి పట్టణ ప్రజలు సలహాలు రాయబారాలు పంపిస్తున్నారట.అధికారం చాటున రౌడీ ఇజం నియంతృత్వం,రాజ్యహింస ను ప్రశ్నించే గొంతులను లేకుండా చేస్తుంటే ప్రజల తిరుగుబాటు ఓటు రూపంలో ఉండనుంది అనీ పట్టణ విశ్లేషకులు చెబుతున్నారట.ఏదేమైనా నేటి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ప్రెజెంటేషన్ సుకుమార్ రెడ్డి నీ హైలెట్ చేసిందనటంలో సందేహం లేదు.... ప్రతిపక్ష వైసీపీలను అణిచి వేసే ధోరణిలో నేటి కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు వైసీపీలో మరింత ఉత్సాహాన్ని పెంచుతుంది... జూన్ 4వ తారీఖున వెన్నుపోటు దినంగా జరిపేందుకు ప్రతిపక్ష హోదాలో ఉన్న వైఎస్ఆర్సిపి నాయకులు సిద్దమవడంతో కూటమి ప్రభుత్వంలో వెన్నులో వణుకు పుడుతుందట..

సూర్య
బుధవారం 04 జూన్, 2025

## ఉపాధి కూలీలకు డబ్బులు రాక
# పనికి రావడం లేదు



**మహానంది జూన్ 03 సూర్య న్యూస్:** ఉపాధి కూలీలకు సరైన సమయంలో కూలీ డబ్బులు రాకపోవడంతో ఉపాధి పనులకు రావడంలేదని... మహానంది మండల ఏ పీ ఓ మల్లికార్జున పేర్కొన్నారు. పై అంశం ఉపాధి కూలీలు చెబితే ఒక అర్థం ఉంది... కానీ ఒక అధికారి స్థాయిలో ఉండి కూలీలకు డబ్బులు ప్రభుత్వం సకాలంలో ఉపాధి కూలీలకు డబ్బులు విడుదల చేయకపోవడంతో తాము పనులు కూడా చేపించలేకపోతున్నామని పేర్కొనడం చర్చనీయాంశంగా మారింది. గ్రామాల్లో ఉపాధి కూలీలకు పని చూపించేందుకుగాను ముందస్తు చర్యల్లో భాగంగా ఏ ఏ గ్రామాల్లో ఎన్ని పనులు చేయించాలి, ఎక్కడెక్కడ చేయించాలి, అత్యవసరమైనవి ఎన్ని పనులు ఉన్నాయి అనే అంశంపై వారి వద్ద ఎలాంటి నివేదిక లేకపోవడం పలు విమర్శలకు తావిస్తున్నట్లు తెలుస్తుంది. మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధి పనుల్లో భాగంగా చేపట్టాల్సిన వివరాలు కు సంబంధించి నివేదికను మే నెల మధ్య వారంలో జిల్లా ఉన్నతాధికారులకు పంపడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ఉపాధి పనులు చేయించడం సాధ్యమేనా అనేది ప్రశ్నార్థకంగా మారింది. కేవలం ఉపాధి కూలీలకు ప్రభుత్వం సకాలంలో డబ్బులు చెల్లించడం లేదని అధికారి పైకి చెబుతున్న మండలంలోని గ్రామాల్లో ఉపాధి పనులు నిర్వహించుకోవడానికి ప్రభుత్వానికి లేదా ఉన్నతాధికారులకు మే నెల రెండో వారంలో నివేదికలు తయారుచేసి పంపడం వారి పనితీరుకు నిదర్శనంగా మారింది. తాము చేసే తప్పులను ప్రభుత్వం లేదా ఉన్నత అధికారులపై నెట్టడంలో ఆ అధికారి సిద్ధహస్తుడని ఆరోపణలు వినవస్తున్నాయి.

## వికసిత్ కృషి సంకల్ప అభియాన్లో భాగంగా
# రైతులకు శిక్షణా కార్యక్రమం




**శింగనమల జూన్0 3 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని సోదనపల్లి గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమా మహేశ్వరమ్మ ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పంటల సాగు విధానంలో నూతన పద్ధతులు, మెళకువలు, ఉద్యాన శాఖ, పశు సంవర్ధన శాఖ పథకాలు, నూతన సాంకేతికతను రైతులకు తెలియచేసి వాటిని పాటించాలని తెలిపారు. కేవీకే రెడ్డిపల్లి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ మల్లీశ్వరి వరి సాగులో మెళకువలు, వరి రకాలు, కాలిబాటలు, కలుపు మందులు పిచికారి, భూసార పరీక్షలు వాటి ఉపయోగాలను తెలియజేశారు.కేంద్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పీఎం కిసాన్ గురించి రైతులకు తెలియచేశారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ ప్రస్తుతం రైతులకు వేరుశెనగ విత్తన పంపిణి, ఎరువులు సరఫరా,రైతు విశిష్ట సంఖ్య నమోదు, భూసార పరీక్షలు,ఖరీఫ్ పంటలు సాగు వివరాలు, వికసిత్ కృషి సంకల్ప అభియాన్ ద్వారా రైతులు నూతన సాంకేతికతను పద్ధతులు పాటించి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించే విధంగా రైతులకు సూచనలు చేశామన్నారు.వేరుశెనగలో ట్రైకోడెర్మా జీవన ఎరువుతో విత్తనశుద్ధి, వాటి ఉపయోగాలు, తెగుళ్లను ఎలా నివారించాలో తెలియచేశారు. పాడి పశువుల పెంపకం వ్యాధులు నివారణ గురించి డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి రైతులకు తెలిపారు. మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ రైతులకు వీకేఎస్ఏ గురించి వాటి ప్రత్యేకతను రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి ప్రిన్సిపల్ సైంటిస్టు డాక్టర్ భార్గవి, సీనియర్ సైంటిస్ డాక్టర్ రాజన్న,డాక్టర్ శశికళ,డాక్టర్ రఘుకిరణ్, మండల వ్యవసాయ సిబ్బంది,పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక విత్తు

### శ్రమ తక్కువ..దిగుబడి ఎక్కువ

**రుద్రవరం జూన్0 3 సూర్య న్యూస్ :** ఆధునిక పరిజ్ఞానంలో నేడు అనేక రంగాలు ఎంతో అభివృద్ధి చెందడం మనం చూస్తున్నాం. ప్రస్తుతం వ్యవసాయ రంగం లో కూడా రైతులు





ఆధునిక పరిజ్ఞానం వైపు చూస్తూ ముందుకెళ్లడం కూడా జరుగు తుంది. ఇప్పటికే వ్యవసాయంలో రైతులు యంత్రాల సహాయంతో వ్యవసాయం చేస్తున్నారు. శ్రమ తక్కువతో పంటలో అధిక దిగుబడులు సాధించేందుకు ఇవాళ మొక్కజొన్న పంటలో కూడా రైతులు యంత్రాల సహాయంతో విత్తనాలను నాటుతున్నారు. మండలంలోని అప్పనపల్లి గ్రామంలో ఎంతోమంది రైతులు ఆధునిక యంత్రంతో మొక్కజొన్న విత్తనాలను నాటారు. గ్రామంలో ఇప్పటికే దాదాపు 25 ఎకరాలకు పైగా మొక్కజొన్న విత్తనాలను నాటారు. వ్యవసాయంలో సీడర్ అనే యంత్రంలో మొక్కజొన్న విత్తనాలను పోసి ఒకే ఒక వ్యక్తి కూలీల సహాయం లేకుండానే విత్తడం జరుగుతుంది. ఈ యంత్రానికి వెయ్యి రూపాయలు బాడుగను చెల్లించి రోజుకు రెండు ఎకరాలలో విత్తనాలను సాల్ల వెంట చక్కగా నాటుతున్నారు. ఒక ఎకరాకు మనుషులతో నాలుగు ప్యాకెట్ల విత్తనాలను నాటాల్సి ఉండగా మిషన్ సహాయంతో ఒక ఎకరాకు కేవలం రెండు ప్యాకెట్లు పైగా మాత్రమే వాడుతున్నారు. యంత్రం సహాయంతో అయితే విత్తు చక్కగా ఉంటుంది. మనుషులతో విత్తనాలను నాటితే నాసిరకంగాను, దిగుబడి తక్కువగా ఉంటుందని అదే యంత్రంతో విత్తనాలను నాటుకుంటే పంటలో దిగుబడి కూడా పెరుగుతుందని రైతులు తెలుపుతున్నారు.

**యంత్రంతో నాటడం మాకు ఎంతో లాభసాటి**

**వెంకటసుబ్బయ్య -రైతు-అప్పనపల్లి గ్రామం**

మొక్కజొన్న పంటలో యంత్రంతో విత్తనాలను నాటడం వల్ల మాకు ఎంతో లాభంగా ఉంది. మనుషులతో విత్తనాలు ఎక్కువ నాటుతున్నాం. యంత్రంతో నాటితే విత్తనాలు తక్కువగా వాడుతున్నాం. యంత్రంతో నాటిన విత్తనాల మొక్కజొన్న పంటలో మేము అనుకున్నంతగా దిగుబడి వస్తుంది. నాకు ఎంతో లాభంగా ఉంటుంది.

# మండల అభివృద్ధికి ప్రత్యేక నిధులు - ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి



**చౌడేపల్లి జూన్ 03 సూర్య న్యూస్:** గ్రామీణ ప్రాంతాలలోని అన్ని రకాల అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నట్లు పుంగనూరు ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీడీవో లీలామాధవి నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చ నిర్వహించారు. మండలంలో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. పలు ప్రాంతాలలో ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్న అధికారులు సకాలంలో స్పందించి, రైతులను ఆదుకోవడం లేదని ఆరోపించారు. అలాగే పలు ప్రాంతాలలో విద్యుత్ లైన్లతో అమాయకులైన ప్రజలు చనిపోతున్నారని ఆరోపించారు. వీటిని మరమ్మతులు చేసి, రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మాజీ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డిల ఆదేశాల మేరకు మంచినీటి సమస్య పరిష్కరించేందుకు మండల నిధుల నుంచి రూ. 1.20 కోట్లు కేటాయించామన్నారు. అలాగే అభివృద్ధి కార్యక్రమాలకు ఎంపీ నిధులను ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తమ ప్రాంతాల సమస్యలను గుర్తించి నివేదికలు అందించాలని కోరారు. వీటిపై ఎమ్మెల్యే పెద్దిరెడ్డి తక్షణమే చర్యలు తీసుకుని, పరిష్కరించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పంచాయతీల పరిధిలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు ఆప్రాంత సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సూచనలు, సలహాలు తీసుకోవాలని సూచించారు. కొంతమంది అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, ఇలా చేసి ప్రజాప్రతినిదులను విస్మరించడం మంచిది కాదని ఎంపిపి అధికారులకు సూచించారు. ఈసమావేశంలో తహశీల్దార్ రాము, వైస్‌ఎంపీపీలు సరోజమ్మ, ఈశ్వరమ్మ, కో ఆప్షన్ మెంబరు బాబ్‌జాన్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## జూన్ 4న వెన్నుపోటు దినం పేరుతో
# పెనుకొండ నియోజకవర్గంలో భారీ ర్యాలీ

**పార్టీ శ్రేణులతో కలిసి కార్యక్రమం పోస్టర్లు విడుదల**

**వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ పిలుపు**





**గోరంట్ల జూన్ 03 సూర్య న్యూస్** పెనుకొండ నియోజకవర్గంలో జూన్ 4వ తేదీన వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో జరగనున్న 'వెన్నుపోటు దినం' కార్యక్రమ పోస్టర్‌ను పార్టీశ్రేణులతో కలిసి పెను కొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ గోరంట్ల పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఆవిష్క రించారు. ప్రజల మద్దతుతో జరిగే ఈ నిరసన ర్యాలీను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ నాయకులకు కార్యక్రమ నిర్వహణపై దిశానిర్ధేశం చేశారు. కార్యక్ర మంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ 365 రోజుల్లో ఒక్కహామీ నెరవేర్చని ప్రభుత్వం అని ఆరోపించారు,2024 జూన్ 4న అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం 'సూపర్‌సిక్స్' తో పాటు మరో 143 హామీలు ఇచ్చిన చంద్రబాబు, ఏడాది గడిచినా ఒక్కదాన్ని కూడా అమలు చేయలేదని అన్నారు,అధికారంలోకి వచ్చాక వైఎస్సార్సీపీ కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని కుట్రలు పన్నుతున్నారని, రాష్ట్రంలో శాంతిభద్రతలు గల్లంతవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు, ప్రభుత్వం శాశ్వతం కాదని..ప్రజల తీర్పే శాశ్వతం అవుతుందన్నారు.వెన్నుపోటు దినం %-% ప్రజా గళానికి వేదిక,జూన్ 4న జరగనున్న 'వెన్నుపోటు దినం' కేవలం నిరసన కార్యక్రమం కాదని, అది హామీలను నెరవేర్చని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించే ప్రజల గళం అని పేర్కొన్నారు.హామీల అమలుపై కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి లక్ష్యంగా వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాబట్టి పెనుకొండ నియోజకవర్గం, వివిధ మండలాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా కదిలి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటేష్, పట్టణ కన్వీనర్ మేదర శంకర్,జిల్లా ప్రచార కార్యదర్శి రఘురామిరెడ్డి,చరణ్ రెడ్డి,ఉప సర్పంచ్ రాజారెడ్డి, పోతుల రామకృష్ణ రెడ్డి, జడ్పీటిసి పాలే జయ రామ్ నాయక్, సర్పంచ్ ఆంజనేయులు, ఎంపీటీసీ ఓబుల్ రెడ్డి,వార్డు సభ్యులు సుబహాన్,సాయి కృష్ణ, ఉప సర్పంచ్ శ్రీనివాసులు, నాగరాజు,లక్ష్మీ నారాయణ యాదవ్,తో పాటు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 4న మాజీ మంత్రి పెద్దిరెడ్డి పర్యటన



**చౌడేపల్లి జూన్ 03 సూర్య న్యూస్:** పుంగనూరు నియోజకవర్గం పుంగ నూరులో రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బుధవారం పట్టణంలో పర్యటించనున్నారు.పార్టీ పిలుపు మేరకు వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ మేరకు పార్టీ క్యాడర్‌ను సమాయత్తం చేశారు. ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, చైర్మన్ అలీమ్‌బాషా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధమైయ్యారు.

# వైష్ణవి దేవికి ప్రత్యేక పూజలు



**చౌడేపల్లి జూన్ 03 సూర్య న్యూస్:** మండలం లోని పూదిపట్ల లో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో మంగళవారం ఉదయమే అమ్మవారికి అభయాంజనేయ స్వామికి నాగభైరవ స్వామికి పంచామృతాభిషేకం విశేషంగా జరిగింది. అనంతరం పుంగనూరు, మదనపల్లి, చౌడేపల్లి చుట్టుపక్కల గ్రామ ప్రజలందరూ అమ్మవారి దర్శనం చేసుకున్నారు ఉభయ దారులు బాలాజీ రావు అనసూయమ్మలు ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ ప్రసాదాలు భక్తులకు అందజేశారు.

## పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో...
# పేదలకు అన్నదానం

**జగ్గంపేట జూన్ 03 సూర్య న్యూస్:** పట్టణం లో పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రతీ మంగళవారంజగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ



భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు.ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రతి మంగళవారం ఉదయం11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ అన్నదానం జరుగుతుంది. గత సార్వత్రిక ఎన్నికలు అనంతరం పవన్ కళ్యాణ్ ని స్ఫూర్తిగా తీసుకుని తుమ్మలపల్లి రమేష్ నిర్విరామంగా జగ్గంపేటలో ఈ క్యాంటీన్ నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమాన్ని తుమ్మలపల్లి రమేష్ హాజరై అన్నదానాన్ని ప్రారంభించి పేదలకు వడ్డించారు.అనంతరం జనసేన నాయకులు మాట్లడుతూ ఆకలి అన్నవారికి లేదు అనకుండా అన్నం పెట్టిన అన్నపూర్ణ డొక్కా సీతమ్మ పేరుతో రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ అనేక కార్యక్రమాలు నిర్వహించారని వారిని మా నాయకుడు తుమ్మలపల్లి రమేష్ స్ఫూర్తిగా తీసుకుని ఎన్నికల అనంతరం నుండి పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలని ఉద్దేశంతో రమేష్ తన సొంత నిధులతో ఈ కాంటీన్ నిర్వహిస్తున్నారని నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటకు సదూర ప్రాంతాల నుంచి ప్రజలు పలు అవసరాల నిమిత్తం వస్తుంటారని అలాంటి వారు భోజనం కోసం ఇబ్బంది పడకూడదని రమేష్ ఈ క్యాంటీన్ ఏర్పాటు చేసినట్టు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, కురుమల్ల నాగేశ్వరావు,సత్తి సోమరాజు, గంధం శ్రీను,మండపాక బాపన్న దొర, డ్రిల్ మాస్టారు,గంధం వంశీ, అడ్డురి పద్మరాజు జగంపేట నియోజకవర్గం జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుమ్మేపల్లి పంచాయితీలో పర్యటించిన అధికారులు, టిడిపి నాయకులు

### సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం..ఎంపీడీఓ భాస్కర్







**శింగనమల జూన్ 03 సూర్య న్యూస్ :**

మండలంలో గుమ్మేపల్లి పంచాయితీలోని గుమ్మేపల్లి, కల్లుమడి గ్రామాలలో ఎంపీడీ భాస్కర్ , ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ రవీందర్ రెడ్డి పర్యటించి గ్రామాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు గుమ్మేపల్లి సర్పంచ్ దేగల లలితమ్మ, అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో గుమ్మేపల్లి గ్రామంలో వారు పర్యటించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ భాస్కర్ మాట్లాడుతూ గుమ్మేపల్లి గ్రామంలో బీసీ కాలనీలో 30 సంవత్సరాల క్రితం వేసిన పైపులైన్ దెబ్బ తినడంతో పాటు ఫ్లోరైడ్ సమస్య నెలకొందని దీంతో 100 కుటుంబాలకు తాగునీటి సమస్య గుర్తించినట్లు తెలియజేశారు.గత తెలుగుదేశం ప్రభుత్వంలో గుమ్మేపల్లి,ఏకుల నాగేపల్లి గ్రామాలలో అర్ధాంతరంగా నిలిచిపోయిన అంగన్వాడి భవనాలను పరిశీలించామని తెలియజేశారు.సమస్యలన్ని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారమయ్యేలా చూస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రెటరీ నాగరాజు,సచివాలయం ఇంజనీర్ ఓబిరెడ్డి,టిడిపి నాయకులు దేగల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## వృద్ధులకు, వికలాంగులకు
# ఇంటి వద్దనే రేషన్ పంపిణీ

**తహసిల్దార్ హరినాథ్ రెడ్డి**

**వేంపల్లె జూన్03సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దనే దేశంలో పంపిణీ చేస్తారని తహసిల్దార్ హరినాథ్ రెడ్డి చెప్పారు. మంగళవారం శ్రీరాం నగర్ లోని కాలేజ్ రోడ్ లో ఉన్న 8వ డీలర్ షాపు ద్వారా నడవలేని వృద్ధులకు ,వికలాంగులకు ఇంటి వద్దకే వెళ్లి డీలర్ ఏలిశమ్మ నుండి తహసిల్దార్ హరినాథ్ రెడ్డి, రేషన్ బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు ఉంటే అలాంటి వారందరికీ ప్రతినెల డీలర్ ఇంటి వద్దకే వెళ్లి బియ్యాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే నడవలేని వికలాంగులకు కూడా బియ్యం ఇంటి వద్దనే సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రేషన్ బియ్యం కోసం కార్డుదారులు ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి నెల 15వ తేదీ వరకు రేషన్ బియ్యాన్ని డీలర్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఉదయము సాయంత్రం రెండు పూటలా డీలర్ షాపుల వద్ద బియ్యం కార్డుదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని కాబట్టి కూలీలు పనులకు వెళ్లి వచ్చిన తర్వాత కూడా రేషన్ షాపుల వద్దకు వెళ్లి రేషన్ బియ్యాన్ని తీసుకోవచ్చు అన్నారు. తూకాలలో కూడా డీలర్లు మోసం చేయరాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లోకేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# వంట ఏజెన్సీలకు శిక్షణ

**జగ్గయ్యపేట జూన్03 సూర్య న్యూస్:** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో వంట ఏజెన్సీ వారికి మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు ఈనెల 12వ తారీకు నుండి పాఠశాలలు పున ప్రారంభం అవుతున్న సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం హెల్పర్లతో ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఎమ్మీఓ చిట్టిబాబు అధ్యక్షతన జగ్గయ్యపేట బాలుర పాఠశాల నందు ట్రైనింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అమలు జరుగుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం లో ప్రతి విద్యార్థికి కడుపునిండా మెనూ ప్రకారం భోజనం వేడివేడిగా తయారుచేసి విద్యార్థులకు వడ్డించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమాన్ని టాటా గ్రూప్ ఆఫ్ కంపెనీ వారు స్పాన్సర్ చేశారు. వారి ప్రతినిధిగా శిరీష మరియు 62 పాఠశాలల కుకింగ్ ఏజెన్సులు మరియు హెల్పర్లు పాల్గొన్నారు.




## వెన్నుపోటు దినం ని విజయవంతం చేద్దాం

**చౌడేపల్లి జూన్ 03 సూర్య న్యూస్:** వైఎస్ఆర్సీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ మంత్రివర్యులు ,శాసన సభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నేతృత్వంలో జూన్ 4 వ తేదీ జరగబోయే వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జడ్పిటీసి దామోదర్ రాజు పిలుపునిచ్చారు. ఎన్ని కలకు ముందు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ మరియు 133 హామీలతో ప్రజాగళం ఉమ్మడి మేనిఫెస్టో 2024 ఎన్నికల్లో చూపెట్టి అధికారం చేపట్టి ఏడాది కావస్తున్న ఏ ఒక్క హామీ నెరవేర్చకపోగా ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్న వైనాన్నీ ఎండకడుతూ చౌడేపల్లి లో జరుగు వెన్నుపోటు దినం కార్యక్రమంలో మండల యువత,దగాపడ్డ కార్యకర్తలు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని వైఎస్ఆర్సీపీ నాయకులు పిలుపునిచ్చారు.




## బదిరెడ్డి గోవింద్ ఆధ్వర్యంలో వైసీపీ ఇంచార్జి
# ముద్రగడ గిరిని కలిసిన వైసీపీ శ్రేణులు

**ఏలేశ్వరం జూన్ 03సూర్య న్యూస్:** ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అనుబంధ విభాగాల కమిటీల్లో పార్టీ అధినేత జగన్మోహన్రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శిగా ఏలేశ్వరం నగర పంచాయితీ వైసీపీ నాయకుడు బదిరెడ్డి గోవింద్ ని నియమించారు. తనకి ఈ అవకాశం కల్పించిన పిఏసి సభ్యులు ముద్రగడ పద్మనాభంని,వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబుని కిర్లంపూడిలో వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాల వేసి ఘన సన్మానం చేశారు. అలాగే ఇటీవల ఏలేశ్వరం నగర పంచాయితీ నుండి పార్టీ కమిటీల్లో నియమించిన వారిని బదిరెడ్డి గోవింద్ ఇంచార్జి ముద్రగడ గిరిబాబుకి పరిచయం చేసారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని గిరిబాబు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ అమీర్,మండలం పార్టీ అధ్యక్షుడు శిడగం వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు దేగల చంద్రమౌళి, పేకల జాన్,జెవిఆర్ ట్రస్ట్ చైర్మన్ జువ్విన వీర్రాజు,ఏలేశ్వరం పట్టణ మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు లోగీసు శేఖర్,ఏలేశ్వరం ఆర్టీఐ వింగ్ అధ్యక్షుడు దత్తి రాజా,ఏలేశ్వరం పట్టణ మైనారిటీ వింగ్ అధ్యక్షుడు డి నూరిన్ ఖాన్,యూత్ వింగ్ అధ్యక్షుడు ఈపి రాము,పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు దనేడి సురేష్, ప్రధాన కార్యదర్శులు సిరిపురపు రాజేష్ రాజేష్,గొడుగు నాగేంద్ర, కార్యదర్శులు వాడపల్లి శ్రీను,దత్తి రామకృష్ణ,భీశెట్టి రాజా,రెడ్డి రాజా సభ్యులు పప్పల సింహాద్రి,పతివాడ జగదీశ్వరరావు,బంగారు రాజు, రౌతు శ్రీను,చందక్ శేషు,రేపాక నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# 50 శాతం సబ్సిడీకి దాన పంపిణీ

**సి.బెళగల్ జూన్ 03 సూర్య న్యూస్:** మండలంలోని పొలకల గ్రామంలో గల పశు వైద్యశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మంజూరు చేసిన పశువుల దానను పశు వైద్యులు రిచర్డ్ మరియు మండల మాజీ జడ్పిటిసి చంద్రశేఖర్ పంపిణీ చేశారు పశు వైద్యులు మాట్లాడుతూ పోలకల్ గ్రామంలో 50 శాతం సబ్సిడీ క్రింద పశువుల దాణ గ్రామంలోని పశు వైద్యశాలలో 50 కేజీల బస్తా 1110 రూపాయలు ఉండగా 50% రాయితీతో ప్రభుత్వము 555 రూపాయలకు అందిస్తుందని ఈ దాణా వల్ల పాడి పశువులలో పాల ఉత్పత్తి అదేవిధంగా పాలలో వెన్న శాతం మెరుగవుతుందని, కాబట్టి గ్రామ ప్రజలు పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.



# ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని పునఃప్రారంభించాలి

**మండల కేంద్రంలో ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలి..సంక్షేమ వసతి గృహాల్లో మౌళిక వసతులు కల్పించాలి**

**సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలకు సిద్ధం...ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్**

**దేవనకొండ జూన్ 03సూర్య న్యూస్:** ప్రభుత్వ సాంఘీక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శరత్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ వారి కార్యాలయంలో తహశీల్దార్ ప్రసాద్ రాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శరత్ కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాల క్రితం నుంచి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు బాసటగా, చదువుకునేందుకు వీలుగా ప్రభుత్వ డి ఎన్ టి వసతి గృహం ఉండేదని అన్నారు. ఈ వసతి గృహం లో వందలాదిమంది విద్యార్థులు లబ్ధి పొంది నేడు ఉన్నతమైనటువంటి స్థాయిలో ఉండడం జరిగిందని అన్నారు. అయితే ప్రస్తుతం నిర్వహణ లోపంతో మూత పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో వసతిగృహం లేనందువల్ల ఇతర ప్రాంతాలకు వెళ్లి విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. దీంతో మండలంలో విద్యా ప్రమాణ స్థాయిలు తీవ్రంగా దిగజారిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా మండల కేంద్రంలో ప్రభుత్వ బీసీ బాలికల వసతిగృహం లేకపోవడంతో బాలికలంతా ఇతర ప్రాంతాలకు వెళ్లడం అవకాశం లేనందున, చదువును మధ్యలోనే ఆపేసి, బాల్య వివాహాల వైపు మొగ్గు చూపుతున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో ఉన్నతాధికారులకు, మండలాధికారులకు పలుమార్లు విన్నపాలు చేసినప్పటికీ కూడా ఏమాత్రం కూడా చలనం లేదని ఆరోపించారు. మండలంలో ఇదువరకే ఉన్న వసతిగృహాల విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. పరిమితికి మించి విద్యార్థులు ఉంటున్నారని, ఇంకా అదనంగా గదులు నిర్మించాల్సి ఉందని అన్నారు. ప్రహరీ గోడ లేక విషపూరితమైన సర్పాలు,కీటకాలు విద్యార్థుల మధ్యకు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు సకాలంలో ట్రంక్ పెట్టెలు, దుప్పట్లు అందడం లేదని, అరకొరగా అందించి చేతులు దులుపుకుంటున్నారని మండిపడ్డారు. వసతి గృహాల్లో కుక్, కమాటి, వాచ్ మెన్ పోస్టులో ఖాళీగా ఉన్నాయని వాటిని నేటి వరకు భర్తీ చేయడంలో ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. కావున రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లాలో ఉన్న సంక్షేమ శాఖ అధికారులు స్పందించి,ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, సకాలంలో విద్యార్థులకు ట్రంక్ పెట్టెలు, దుప్పట్లు, ప్లేట్లు, గ్లాసులు అందజేయాలని, వాటితోపాటు విద్యార్థుల కనీస అవసరాలను తీర్చేందుకు వసతులను కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు సిద్ధంగా ఉన్నామని ఆయన హెచ్చరించారు. ఈ వినతి పత్రం సమర్పించిన వారిలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు మధు, భరత్, ఈశ్వర్, అనిల్, ఏఐ వైఎఫ్ మండల అధ్యక్షులు రామాంజనేయులు, నాయకులు నరేష్ తదితరులు ఉన్నారు.



## కొత్తూరు సుబ్బరాయుడు సన్నిధిలో 16 వ రోజుల పండుగ
# ఘనంగా నిర్వహించారు

**పాణ్యం జూన్03 సూర్య న్యూస్:** మండల పరిధిలోని ఎస్,కొత్తూరు గ్రామంలో వెలిసిన ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు 16 రోజుల పండుగ మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు గత నెల 19 నుండి 21 వరకు జరిగిన రాజగోపురం కలశ, కుంభాభిషేకమును పురస్కరించుకొని దేవాలయ ఈవో రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రధానార్చకులు నారాయణ స్వామి,సురేష్ స్వామి,రోహిత్ స్వామి మరియు శివ స్వామి అర్చక బృందం వారు ఉదయం స్వామి వారికి అభిషేకములు అర్చనలు విశేష పూజలు నిర్వహించి కలశమునకు పుణ్య వాసము, అంకురార్పన, హెూమము నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదము వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది,గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి,వీరయ్య స్వామి,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## టీబీ (క్షయ) వ్యాధిపై...
# అవగాహన సదస్సు

**"టీబీ ముక్త్ భారత్" దిశగా వైద్య శాఖ అడుగులు**

**హొళగుంద జూన్ 03 సూర్య న్యూస్:** టీబి ముక్త్ భారత్ దిశగా కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ అడుగులు వేస్తుందంటూ, ఇందులో భాగంగానే మండల కేంద్రంలోని స్థానిక బీసీ కాలనీ లో గల సిద్ధప్ప తాత గుడి వద్ద జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంను ప్రభుత్వ వైద్యాధికారి బిందు మాధవి నేతృత్వంలో సిహెచ్ఓ చంద్రశేఖర్ ,వైద్యశాఖ సిబ్బంది ఏర్పాటు చేశారు. ఈ క్షయ నిర్మూలన అవగాహన కార్యక్రమం పై వారు స్థానిక ప్రజలకు క్షయవ్యాధి పట్ల అవగాహన కల్పించారు. క్షయ అనేది వ్యాధి అంటువ్యాధి అని, తగ్గినప్పుడు తుమ్మినప్పుడు ఒకరి నుండి ఒకరికి వచ్చే అవకాశాలు ఉన్నాయని, రెండు వారాలు నిరంతరం తగ్గటం బరువు తగ్గటం జ్వరాలు రక్తము పడుట అలాంటి లక్షణాలు కనబడితే స్థానిక డాక్టర్ను సంప్రదించాలని సూచించారు. ఆరు నెలలు టీబి మందులు వాడితే క్షయ వ్యాధిని పూర్తిగా నయం చేసుకోవచ్చునని వారు సూచించారు, టీబి రోగులు రెండు నెలలు ఒకసారి గళ్ళ పరీక్ష చేయించుకోవాలని మొండి టీబి కేసులు సుమారు 5 నుంచి 10 లక్షల ఖరీదు చేసే మందులు ప్రభుత్వం ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తుందని ఈ అవకాశాన్ని క్షయ వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లు మంగమ్మ, ఈరమ్మ, 104 సిబ్బంది, ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# మహానంది క్షేత్రంలో హైకోర్టు జడ్జి పూజలు

**మహానంది జూన్ 03 సూర్య న్యూస్:** మహానంది పుణ్యక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి హరిహరనాథశర్మ మంగళవారం పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి, ఏఈవో మధు, ఆలయ మర్యాదల తో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవాళ్ళను దర్శించుకుని, అభిషేకం, కుంకుమార్చన, తదితర పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం ఈవో శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి జ్ఞాపికను అందజేయగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.




## 65 సంవత్సరాలు పైబడిన వారికి ఇంటి వద్దకే
# రేషన్ పంపిణీ చేయాలి

**ఎమ్మార్వో పురుషోత్తముడు**

**సి.బెళగల్ జూన్03 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతంలో ఎండియు. వాహనాల ద్వారా రేషన్ లబ్ధిదారులకు ఇంటి వద్దకే రేషన్ పంపిణీ జరుగుతున్న విషయం తెలిసిందే తాజాగా ప్రభుత్వం ఎండియు వాహనాలను, ఆపరేటర్లను రద్దు చేయడంతో రేషన్ డీలర్ల దుకాణాల వద్దనే రేషన్ పంపిణీ కార్యక్రమం జరుగుతుంది. అయితే 65 సంవత్సరాలు పైబడిన వారికి, వికలాంగులకు, ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని సిబెళగల్ మండల ఎమ్మార్వో పురుషోత్తముడు ఇనగండ్ల గ్రామంలో గల 1305033 చౌక ధర దుకాణాన్ని అకస్మిక తనిఖీ చేశారు. ఎమ్మార్వో మాట్లాడుతూ 65 సంవత్సరాలు పైబడిన వారికి వికలాంగులకు ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేయాలని తెలియజేశారు. అలా చేయని డీలర్ల పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. రేషన్ డీలర్ల తనిఖీ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ తరుణ్, గ్రామ రెవెన్యూ అసిస్టెంట్ భాస్కర్ నాయుడు, డీలర్ సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.





# వెన్నుపోటుకు గొడ్డలి వేటుకు బ్రాండ్ అంబాసిడర్ జగన్ రెడ్డి

**నమ్ముకున్న కుటుంబాన్ని, అందలమెక్కించిన కాంగ్రెస్ ను, ముఖ్యమంత్రిని చేసిన అన్ని వర్గాలను నమ్మించి వెన్నుపోటు పొడిచిన జగన్ రెడ్డి**

**జగన్ పై నిప్పులు చెరిగిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**జగ్గంపేట జూన్ 03 సూర్య న్యూస్:** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఈనెల 4వ తేదీ వైసీపీ నిర్వహిస్తున్న వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని ఎద్దేవా చేస్తూ ఈ రాష్ట్రంలో నిజమైన వెన్నుపోటుదారుడు, గొడ్డలి వేటుదారుడు ఉన్నారంటే అది ప్రతిపక్ష హోదా కూడా లేని ప్రతిపక్ష నాయకుడు పులివెందుల ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. జగన్ కుటుంబమే వెన్నుపోట్లు పొడుస్తూ అందలమెక్కిందని తన తాత రాజారెడ్డి తనకు ఆశ్రయం కల్పించిన వ్యక్తిని అంతమొందించి కోట్లాది రూపాయల మైన్స్ దోచుకున్నారని, ఒక పంచాయతీ సర్పంచ్ స్థాయి నుంచి ముఖ్యమంత్రి వరకు రాజకీయ అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి న వ్యక్తి జగన్ రెడ్డి అని అన్నారు. కేవలం ఆస్తి కోసం తన సొంత తల్లిని చెల్లిని బయటికి గెంటేసిన వ్యక్తి జగన్ అని తనను ఎత్తుకు పెంచిన సొంత బాబాయిని హత్య చేయించిన వ్యక్తులను కాపాడి సొంత బాబాయిని వెన్నుపోటు పొడిచిన వ్యక్తి ఈ జగన్ రెడ్డి అన్నారు. నమ్మి ఓట్లు వేసిన అన్ని వర్గాలను మోసం చేసి ఇచ్చిన హామీలు తుంగలోకి తొక్కిన వ్యక్తి జగన్ రెడ్డి అని, ఆడపడుచులకు మద్యనిషేధం ఏమైందని, యువతకు ఇచ్చిన జాబ్ క్యాలెండర్ ఐదు సంవత్సరాలలో ఎప్పుడైనా విడుదల చేసేవాని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించి నిన్ను నమ్మిన అన్ని వర్గాలను మోసం చేశావన్నారు. సంవత్సర కాలంలోనే 60 శాతం హామీలను అమలు చేసి సంక్షేమంతో పాటు అభివృద్ధిని కూడా పరుగులు పెట్టిస్తూ రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఒక నిబద్ధతతో పరిపాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వంపై నీ కుట్రలు సాగవు. జగన్ రెడ్డి నీకు సవాల్ విసురుతున్నాను నువ్వు మా నాయకుడితో కాదు నాతో చర్చకు రా నేను సిద్ధం నేను అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పగలవా 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితం మచ్చలేని నాయకుడిగా నేనున్నాను. 15 సంవత్సరాల నీ రాజకీయ జీవితంలో అన్నీ మచ్చలే దమ్ముంటే చర్చకు రా అని జ్యోతుల నెహ్రూ సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్తకొండ బాబు, జీనుమణి బాబు, పైడిపాల సూరిబాబు, ముంద్రు ఎర్రబాబు, దాపర్తి సీతారామయ్య, బద్ది సురేష్, నల్ల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## వన్య ప్రాణుల సంరక్షణలో...
# ప్రజలు భాగస్వాములు కావాలి

**రుద్రవరం జూన్ 03 సూర్య న్యూస్** అడవులు వన్యప్రాణుల సంరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని నంద్యాల ఎఫ్ డి పి టి కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం



నంద్యాల డిడి పిటి అనురాగ్ మీనా తో ఆయన మండల కేంద్రం లోని అటవీ క్షేత్రాధికారి కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలోని నర్సరీ ప్రదేశాన్ని సందర్శించి సిబ్బందికి నర్సరీలో మొక్కలు పెంపకం గురించి సవివరంగా వివరించి తగిన సూచనలు చేశారు. నర్సరీలో అటవీ మొక్కలను పెంచడం వల్ల అడవుల సంరక్షణ జరిగి అటవీ విస్తీర్ణం పెంచుకునే అవకాశం ఉంటుందన్నారు. అడవులు వణ్య ప్రాణుల సంరక్షణ లో ప్రతి ఒక్కరూ నిబద్దత గా పని చేయాలనీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ డి ఎఫ్ ఓ శ్రీనివాసరెడ్డి, రేంజి ఆఫీసర్ శ్రీపతి నాయుడు, డిఆర్ఓ ముర్తుజావలి, అహెూబిలం సెక్షన్ మరియు రుద్రవరం సెక్షన్ సిబ్బంది. డివి పెంట సెక్షన్ అధికారి రామకృష్ణ, సెక్షన్ ఆఫీసర్ మాబుఖాన్ ఎఫ్ ఎస్ ఓ డాగ్ స్క్వాడ్ రుద్రవరం వేస్ట్ బీట్ అధికారి సురేంద్ర గౌడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## గత ప్రభుత్వంలో అన్ని వర్గాలను...
# వెన్నుపోటు పొడిచిన చరిత్ర జగన్ రెడ్డిదే

**- ఆలూరు టిడిపి ఇంచార్జీ వీరభద్ర గౌడ్**




**ఆలూరు (రూరల్) జూన్ 03 సూర్య న్యూస్:** వెన్ను పోటు రాజకీయాలు చేసిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిది కాదాఅని ఆలూరు టిడిపి ఇంచార్జీ వీరభద్ర గౌడ్ అన్నారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. శివకుమార్ స్థాపించిన వైసీపీ పార్టీని కబ్జా చేసిన చరిత్ర ఎవరిదన్నారు. స్వంత బాబాయిని గొడ్డలితో నరికి చంపిన కిరాతకులను కాపాడుతూ రక్త సంబంధానికి వెన్ను పోటు పొడిచింది జగన్ రెడ్డి కాద అన్నారు. కుంభ కోణాలనుంచి ప్రజల దృష్టి మళ్ళించడానికి జగన్ ధర్నాల పేరిట డ్రామాకు తెరలేపాడన్నారు. ఆస్తి కోసం చెల్లిని ఇంటి నుంచి గెంటేసి కుటుంబ వ్యవస్థకు వెన్నుపోటు పొడిచింది ఎవరో రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు. గత ప్రభుత్వంలో డీఎస్సీ హామీపై మాట తప్పి యువతకు వెన్నుపోటు పొడిచారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 70 శాతం హామీలు అమలు చేశారన్నారు. అమ్మకు వందనం, మహిళలకు ఆర్టీసీ బస్ లో ఉచిత ప్రయాణం వంటి కార్యక్రమాలు ఈ రెండు నెలల్లో అమలు చేస్తామన్నారు. దీపం పథకం క్రింద ఉచిత సిలిండర్లు, పించన్లు పెంపు, అన్న క్యాంటీన్లు కూటమి ప్రభుత్వంలో అమలు చేశామన్నారు. ఇన్ని చేసిన ఇంకా వెన్నుపోటు నిరసన కార్యక్రమం ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఈ సమావేశంలో సర్పంచ్ నాగరాజు, టిడిపి నాయకులు నరసప్ప, కొమ్ము రామాంజినేయులు, విశ్వేశ్వర స్వామి, బసప్ప, ముద్దరంగ, గుల్యంరామాంజినేయులు, ఆంజనేయ, మల్లేష్, కిట్టు, రాము యాదవ్, హనుమప్ప, తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు గొడ్డలి వేటు...
# పేటెంట్ జగన్ దే

**శాసనసభ్యులు వనమాడి కొండబాబు**

**కాకినాడ బ్యూరో జూన్ 03 సూర్య న్యూస్ :** వైసిపి ప్రభుత్వ హయాంలోని వరుస కుంభకోణాలు బయట పడుతుండడంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న వైసిపి అధినేత జగన్




రెడ్డి ప్రజాదృష్టిని మళ్లించడానికి ధర్నాలు ఆరోపణలు చేస్తున్నారని కాకినాడ సిటీ శాసన సభ్యులు వనమాడి కొండ బాబు విమర్శించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడు తూ జగన్ రెడ్డి తన తల్లికి చెల్లికి వెన్నుపోటు పొడిచి తన పరిపాలనలో ఏడాదిలో 10 శాతం హామీలు అమలు చేయలేదని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలో 70% హామీలను నెరవేర్చడం జరిగిందని బీసీ సమాజిక వర్గానికి చెందిన బైరటీస్ యజమాని జింక వెంకట నరసయ్య అంతమొందించి అతని మైన్ కబ్జా చేసి ఘనత జగన్ తాత రాజారెడ్డిదని కాంగ్రెస్ పార్టీను అడ్డం పెట్టుకుని లక్షల కోట్ల రూపాయలు సంపాదించి కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన జగన్ వైసిపిని స్థాపించారని శివకుమార్ స్థాపించిన వైసీపీని కబ్జా చేసి శివకుమార్ కు వెన్నుపోటు పొడిచారని ఎత్తుకొని పెంచిన బాబాయిని గొడ్డలి పోటుతో హత్య చేసిన వారిని కాపాడుతూ బాబాయ్ కుటుంబానికి వెన్నుపోటు పొడిచారని మద్యపాన నిషేధంపై మాట తప్పి విషపూరితమైన నాసిరకం మద్యం సరఫరా చేసి ప్రజల ఆరోగ్యాలను హరించారని మెగా డీఎస్సీపై మాట తప్పి నిరుద్యోగ యువతకు వెన్నుపోటు పొడిచారన్నారు. అన్నా క్యాంటీన్ రద్దు చేసి కార్మికులు పేద ప్రజలను ఆకలితో ఉంచడం నిజం కాదా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం మొదటి ఏడాదిలో 70 శాతం హామీలు నెరవేర్చమని అన్న ఎన్టీఆర్ ఇచ్చిన 30 రూపాయలు పెన్షన్ను గత టిడిపి ప్రభుత్వ హయాంలో రూ 2 వేల రూపాయల పెన్షన్ అందించి కూటమి ఎన్నికల హామీలలో భాగంగా ప్రకటించిన పెన్షన్ను ప్రభుత్వం వచ్చిన మొదటి నెలలోనే రూ 4 వేల పెన్షన్ పెంచి అమలు చేశామని 16,347 డీఎస్సీ పోస్టులపై మొదటి సంతకం చేసి మొదటి మాట నిలబెట్టుకున్నామన్నారు. రూ 2684 కోట్ల రూపాయలతో దీపం-2 పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా సరఫరా చేస్తున్నామని అధికారం చేపట్టిన వెంటనే రు 1200 కోట్లతో 20 వేల కిలోమీటర్ల రోడ్లపై గుంతలు పూడ్చి రోడ్లు బాగు చేసామని వర్షాలువల్ల పాడైన రోడ్లను మరమ్మత్తులు చేస్తున్నామని మత్స్యకారులను దెబ్బతీసే 217 జీవోని రద్దుచేసి మత్స్యకారుల సేవ పథకం ద్వారా రూ 20 వేల ఆర్థిక సహాయం కింద రూ 259 కోట్లు ఇప్పటికే అందించామన్నారు. 203 అన్నా క్యాంటీన్లు ప్రారంభించి 21 దేవాలయాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెత్తపన్ను రద్దు చేశామని ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్లలో బీసీలకు రూ 47,456 కోట్లు కేటాయించి నాయిబ్రాహ్మణులకు 25వేల రూపాయల వేతనం పెంచామని చేనేతలకు జీఎస్టీ రద్దుచేసి పవర్ లూమ్స్ 500 యూనిట్ల, హ్యాండ్లూమ్స్ కు 200 ఉచిత విద్యుత్తును అందిస్తున్నామని తెలిపారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 70% హామీలను నెరవేర్చిన ప్రభుత్వ మరొకటి లేదన్నారు. అమరావతి ఏకైక రాజధానిగా సరా వేగంతో అభివృద్ధి చేస్తూ త్వరలోనే పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తు సంక్షేమం అభివృద్ధి సమపాలనలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడని ప్రశంసించారు. జగన్ వెన్నుపోటు రాజకీయాలు ధర్నాలు ప్రజలు గమనిస్తున్నారని జగన్ ముఠా దుష్ప్రచారాలు కుట్రలు కుతంత్రాలను ప్రజలు తిప్పి కొట్టి రాష్ట్ర అభివృద్ధి సంక్షేమలో భాగస్వాములుగా ఉన్నారని తెలిపారు.

# ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి..సిపిఐ డిమాండ్

**మహానంది జూన్03 సూర్య న్యూస్:** మండలంలో ప్రభుత్వ భూముల అక్రమ దారులకు మండల తాసిల్దార్ చీకటి ఒప్పందలతో అండగా ఉండడం అమానుష మని ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇచ్చి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగానాయుడు. డిమాండ్ చేశారు. మహానంది మండలంలో ప్రభుత్వ భూములలో అర్హులేన నిరు పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇచ్చి సూపర్ 6 పథకాలు అమలు చేయాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు మహానంది మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఇంటి స్థలాల కోసం ఇచ్చిన అర్జీదారులతో మండల కార్యదర్శి ఆర్ సామెల్ అధ్యక్షతన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూరాష్ట్ర కూటమి ప్రభుత్వంఅధికారం లోకి వచ్చిన వెంటనే ప్రతి పేదవాడికి గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంటు ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ప్రతి మహిళకు నెలకు 15 వేల రూపాయలు చిన్నారికి 15000 రూపాయలు నిరుద్యోగులకు మూడు వేల రూపాయలు ఇస్తామని సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించి సంవత్సరం కావస్తున్న అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారని





ఆరోపించారు. మహానంది మండలంలో ప్రభుత్వ భూములు వేల ఎకరాలు అక్రమ దారులు ఆక్రమించుకొని వాటిని అనుభవిస్తున్నారని సిపిఐ పార్టీగా ప్రభుత్వ అధికారులకు విన్నవించిన చెవిటోడి ముందర శంఖం ఊదినట్టే ప్రవర్తించడం దుర్మార్గమని బుక్కాపురం వద్ద ఉన్న ప్రభుత్వ రస్తా పో రంబోకు భూములలో గత తెలుగుదేశం ప్రభుత్వం అధికారం ఉండగా అప్పటి శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి అర్హులైన నిరుపేద ప్రజలకు ఇంటి పట్టాలు ఇచ్చారని అప్పట్లో ఇల్లు వేసుకోకపోవు దంతో అక్రమార్కులు వాటిని ఆక్రమించి పొలాలు వేసుకుంటే వాటి పైన మండల తాసిల్దార్ కు విన్నవించిన అక్రమ దారులతో చీకటి ఒప్పందాలు చేసుకున్న మండల తాసిల్దారు దర్జాగా వాటిలో పంట వేసుకోవడం దుర్మార్గమైన చర్య అని ఇప్పటికైనా మండల తాసిల్దారు చర్యలు చేపట్టకపోతే ఆ భూములలో భూ పోరాటాల ద్వారా ఎర్రజెండాలు పాతి అరులైన నిరుపేద వారికీ ఇంటి స్థలాలు ఇస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎన్. రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్. బాబా పక్రుద్దీన్. సిపిఐ సీనియర్ నాయకులు బుక్కపురం. రాజా. సంజీవులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సిపిఐ మండల సహాయ కార్యదర్శి తుపాకుల వెంకటేశ్వర్లు అబ్బిపురం గ్రామ సిపిఐ శాఖ కార్యదర్శి లక్ష్మయ్య, సిపిఐ నాయకులు, భాషా, నాగరాజు, దస్తగిరి, మహిళా నాయకురాలు పార్వతమ్మ బేబీ హుస్సేన్ బి హసీనా, దాదాపు 100 మంది అర్జీదారులు పాల్గొనడం జరిగింది.

## అర్ధరాత్రి వేళ జేసీబీలతో కూల్చడానికి
# కారణమేంటి..?

**ఇంతకీ కూల్చిన వారెవరు..? హింసాత్మక ఘటనలకు పాల్పడుతున్నదెవరు..?**

**ఎన్టీఆర్ బ్యూరో జూన్ 03 సూర్య న్యూస్ :** విజయవాడలోని గవర్నర్ పేటలో అన్నపూర్ణ, శకుంతల థియేటర్లను గుర్తు తెలియని వ్యక్తులు కూల్చివేశారు. మే 31న అర్ధరాత్రి రెండు గంటల సమయంలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు థియేటర్ లోపలికి ప్రవేశించారు. అక్కడ నిద్రపోతున్న పనివాళ్లను బెదిరించారు. వారి వద్ద సెల్‌ఫోన్లను లాక్కున్నారు. వారందరినీ ఓ గదిలో బంధించారు. ప్లాన్ ప్రకారం వారు చేయాల్సిన పనులు పూర్తి చేసి అక్కడి నుంచి పరారయ్యారు. టికెట్ కౌంటర్, క్యాంటీన్, ఆఫీసు రూము, వాష్ రూములను జేసీబీల సాయంతో కూల్చివేశారు. ఈ వ్యవహారం జరుగుతున్న సమయంలో ఆయా వ్యక్తులు విద్యుత్ నిలిపివేశారు. ఆ తర్వాత సీసీకెమెరాలను సైతం ధ్వంసం చేశారు. థియేటర్ల బాధ్యతలను శ్రీరామ్ అనే వ్యక్తి చూస్తుంటాడు. థియేటర్లు కూల్చివేతపై ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయితే థియేటర్ మేనేజ్‌మెంట్‌లో కొందరి మధ్య అభిప్రాయ బేధాలు రావడం వల్లే ఇదంతా చోటు చేసుకుందని అంటున్నారు. ఎంత అభిప్రాయ బేధాలున్నా థియేటర్లను కూల్చివేతకు పాల్పడరని అంటున్నారు. దీనివెనుక రాజకీయ కారణాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు. ఈ స్థాయిలో డ్యామేజ్ చేస్తారని తాము ఊహించలేదని అంటున్నారు. పైన చెప్పిన విషయాలను థియేటర్ ప్రతినిధి శ్రీరామ్ తెలిపాడు. మొత్తానికి థియేటర్ల ధ్వంసం వెనుక ఎవరి హస్తముందో చూడాలి.

# మలేరియా పట్ల జాగ్రత్తగా ఉండాలి

**ప్రభుత్వ వైద్యులు పృద్వి కుమార్ రెడ్డి**

**వేంపల్లె జూన్03సూర్య న్యూస్:** దోమ కాటు వలన మలేరియా వ్యాధి అనేది వస్తుందని కాబట్టి ప్రతి ఒక్కరూ దోమ కాటుకు గురికాకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని




ప్రభుత్వ వైద్యులు పృద్వి కుమార్ రెడ్డి ,తెలిపారు. మంగళవారం మలేరియా వారోత్సవాల సందర్భంగా వేంపల్లి మండలంలోని తలపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా ప్లాస్మోడియం అనే పరాన్నజీవి ద్వారా ఇన్ఫెక్ట్ అయిన ఆడదోమ కుట్టడం ద్వారా వస్తుంది అన్నారు. ఈ దోమ మంచినీటిలోనూ, నిల్వ ఉండే నీటిలోనూ పెరిగి మలేరియా వ్యాధిని వ్యాప్తి చేస్తుంది అన్నారు. మలేరియా నివారణ చేపట్టాలంటే తొట్లో కులాల వద్ద నీరు నిలువ లేకుండా చేసుకోవాలన్నారు. శరీరాన్ని పూర్తిగా కప్పి వుంచే దుస్తులు ధరించాలని కోరారు. ప్రతి శుక్రవారం డ్రైడేను ఏర్పాటు చేసుకోవాలన్నారు. దోమ తెరలు తప్పని సరిగా వాడాలని చెప్పారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఇంటిలో పనికిరాని చెత్తను ఉంచరాదని చెప్పారు. ఈ కార్యక్రమములో వైద్యులు నిహారిక, శాంతి , సి హెచ్ ఓ వెంకట రత్నం, హెల్త్ ఏద్యుకేటర్ షఫీ ఉన్నీస, ఎంపిహెచ్ ఈఓ ఫకృద్దిన్, సూపర్ వైజర్ వెంకటలక్ష్మీ, అరుణదేవి, అంకయ్య, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

# త్రాగునీటి సరఫరా ప్రారంభించిన ఎమ్మెల్యే బీవీ

**అల్వాల నుండి,చిన్న మరవీడు కు 15లక్షల పైపులైన్ శ్రీకారం: ఎమ్మెల్యే**

**గోనెగండ్ల జూన్ 03 సూర్య న్యూస్ :** మండలంలో శివాలయం దగ్గర ఉన్న జల జీవన్ మిషన్ నిధులతో 2.50 కోట్లతో తాగునీటి రక్షిత మంచినీటి ట్యాంకులను ఎమ్మిగనూరు ఎమ్మెల్యే





డాక్టర్ బి.వి జయ నాగేశ్వర్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జలజీవన్ మిషన్ పథకం ద్వారా గ్రామాలలో శాశ్వత తాగు నీటి ఇబ్బందులు లేకుండా కాలనీల్లో ఇంటింటా మంచి నీరు అందిస్తామన్నారు. గోనెగొండ్ల, చిన్న మర్రివీడు గ్రామాలలో రెండు రక్షిత మంచి నీటి ట్యాంక్ లను ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. గత వైసిపి ప్రభుత్వం ఇంటింటికీ తాగునీటిని అందిస్తామని గత ఐదేళ్ల వైసిపి పాలకులు ఊదరకొట్టారు. కానీ ఆచరణలో ఏ మాత్రం అమలు చేయలేదని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం ద్వారా మంచి నీటి ట్యాంక్ లు, మండలం లో వివిధ గ్రామాల్లో 19కోట్ల తో పనులు చేపట్టారు. కొత్త పైపులైన్లు, ట్యాంకుల నిర్మాణం, ఇంటింటా కుళాయిల ఏర్పాటుకు పనులు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా 15 లక్షలతో అలవాల నుండి, చిన్న మర్రివీడు పైపు లైన్ ద్వారా మీరు సరఫరా గ్రామాలలో రెండు రక్షిత మంచి నీటి ట్యాంక్ లను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గోనెగండ్ల టిడిపి సీనియర్ నాయకులు చైర్మన్ మల్లయ్య, గోనెగండ్ల కన్వీనర్ నజీర్ , మండల ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య , టిడిపి సీనియర్ నాయకులు బేతాళ బదేసా తదితరులు పాల్గొన్నారు.

## చిన్నంపల్లి గ్రామపంచాయతీలో...
# వాటర్ ట్యాంక్ కూల్చిన దుండగులు

**రైల్వే కోడూరు జూన్ 03 సూర్య న్యూస్:** చిన్నంపల్లి గ్రామపంచాయతీలో రోజురోజుకి భూ కొండలగుట్టలతో పాటు కేంద్ర ప్రభుత్వం సహకారంతో నిర్మించిన ఆర్డబ్ల్యూఎస్ వాటర్ ట్యాంకులను కూడా కూల్చి వేస్తుండడం తాజాగా వెలుగులోకి వచ్చింది చిన్నంపల్లి గ్రామంలో జెసిపి మిషన్ సహకారంతో ట్యాంకును పూర్తిగా నేలమట్టం చేశారు. ఈ విషయమై ఎమ్మార్వో శ్రీధర్ రావు ఆర్ఐ రామ్మోహన్ ఎంపీడీవో విజయ రావు స్థానిక పంచాయతీ సెక్రెటరీ తేజ ఘటనా





స్థలానికి చేరుకుని పరిశీలించి గ్రామస్తులను ఆరా తీసి అడిగి తెలుసుకున్నారు ఇందు విషయమై ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎంపీడీవో మల్ రెడ్డి ఎమ్మార్వో శ్రీధర్ తెలిపారు. దుండగులు ఎంతటి వారైనా తప్పకుండా చర్యలు చేపడతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో వీఆర్ఏలు గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్డీయే కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం : ఎంపి కేశినేని శివనాథ్

**58వ డివిజన్ లో ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తో కలిసి బీటీ రోడ్లలకు శంకుస్థాపన**

**విజయవాడ జూన్ 03 సూర్య న్యూస్** ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయయుడు నాయకత్వంలో రాష్ట్రంలో రహదారులు అభివృద్ధికి నోచుకుంటున్నాయని ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. సెంట్రల్ నియోజకవర్గం 58వ డివిజన్ లో పలు రోడ్లకు ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తో కలిసి శంకుస్థాపన చేశారు. తోటవారి వీధి 9వ లైన్ లో భరతమాత కాలనీ మెయిన్ రోడ్డు, నందమూరి నగర్ పీనల్ చర్చి రోడ్డు, ఇందిరా నాయక్ నగర్ నుండి రాజరాజేశ్వరి పేటకు కోటి డబ్బై రెండు లక్షల నిధులతో బీటీ రోడ్లు మంజూరు కావటం జరిగింది. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావుతో కలిసి భూమి పూజ చేసి కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా వుండటంతోపాటు అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. అభివృద్ధి తో పాటు సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా చూస్తున్నారని కొనియాడారు. దేశంలోనే రాష్ట్రాన్ని ఉత్తమ రాష్ట్రంగా తీర్చి దిద్ది అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందించేలా ఎన్డీయే కూటమి పాలన సాగుతుందన్నారు. విజయవాడ



సెంట్రల్ నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే బొండా ఉమా కృషిచేస్తున్నారని కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే బొండా ఉమా మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి డివిజన్ లోను ప్రజా సమస్యలపై సంపూర్ణ అవగాహన తనకు ఉందన్నారు. ఆ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో సుమారుగా 200 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నా యన్నారు. ఇప్పటికే కొన్ని పనులు పూర్తయినట్లు తెలిపారు. గత ఐదు సంవత్సరాల వైయస్సార్సీపి ప్రభుత్వ పాలనలో నియోజకవర్గం లో రోడ్లు సరిగ్గా లేక, అభివృద్ధి లేక ప్రజలు వాహనదారులు నరకయాతన అనుభవించారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ప్రధానంగా అంతర్గత రహదారులు, మురుగునీటి కాలువల ఆధునీకరణ, మంచినీటి వసతి మెరుగుదల , వీధి దీపాల ఏర్పాటు వంటి మౌలిక సౌకర్యాల కల్పన పై దృష్టి సారించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు పిరియ జగధాంబ, ఎరుబోతు శ్రావణి, డివిజన్ అధ్యక్షులు కుర్మపు దుర్గారావు, ప్రధాన కార్యదర్శి మల్లంపాటి రవి కుమార్, ఇంచార్జి పిరియ సోమేశ్వరరావు, ఆలా తారకరామారావు, దొండ పాటి సుల్తానా, రజిని, విజయ లక్ష్మి, అఫ్రోజ్, ఎస్.కె రహీం, శ్రీనివాస రావు రామ్మోహన్ గౌడ్, సముద్రాల చంద్రశేఖర్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## చింతలపూడి లో కోకో అనుబంధ పరిశ్రమల
# ఏర్పాటుకు సన్నాహాలు


శాసనసభ్యులు రోషన్ కుమార్

**చింతలపూడి జూన్ 03 సూర్య న్యూస్ :** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గౌతమి మీటింగ్ హాల్ నందు కలెక్టర్ వెట్రిసెల్వి మరియు ఫుడ్ ప్రాసెసింగ్ రాష్ట్ర స్థాయి అధికారులు ఇన్వెస్టర్లు కోకో ఫర్మెంటేషన్ ప్రతినిధులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కోకో సైగంలో 40 శాతం పంట చింతలపూడి నియోజకవర్గంలో పండిస్తున్నారని, అందువలన ఈ ప్రాంతం చాక్లెట్ పరిశ్రమ ఏర్పాటుకు అనుకూలమైందన్నారు. చింతలపూడి ప్రాంతంలో చాక్లెట్ మరియు కోకో బట్టర్, మాస్ తదితర ఉత్పాదకాల మార్కెటింగ్ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. భూమి వసతి, కోకో ఉత్పాదన మరియు మాన్ పవర్ ప్రభుత్వ ప్రోత్సాహకాలు అన్నింటికీ అనువైన చింతలపూడిలో కోకో ఉత్పాదక పరిశ్రమ ఏర్పాటు చేయాల్సిందిగా రోషన్ కుమార్ ఇన్వెస్టర్లను కోరారు.ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు చింతలపూడి ప్రాంతంలో చాక్లెట్ పరిశ్రమ ఏర్పాటు చేయడానికి పలువురు సుముఖత వ్యక్తం చేశారు దాంతో అందుకు సంబంధించి విధి విధానాలు రూపొందించాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు.కార్యక్రమంలో రాష్ట్రస్థాయి ఫుడ్ ప్రాసెసింగ్ అధికారులు, హార్టికల్చరల్ అధికారులు పాల్గొన్నారు.




## పేదలకు బియ్యం పంపిణీ చేసిన
# ఈఎంసీ ఫౌండేషన్

**ఉదయగిరి జూన్ 03 సూర్య న్యూస్ :** దుత్తలూరు మండల పరిధిలోని ఎద్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు ప్రకాశం జిల్లా దోర్నాల మండలం మంగలంద్రపయ గూడెం గ్రామాలలోని అడవులలో నివసిస్తున్నటువంటి గూడెం లోని పేదలకు మంగళవారం బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించి పాస్టర్ ఎం అశోక్ కుమార్ ఇచ్చిన సమాచారం మేరకు పేదలకు ఆయన చేతుల మీదుగా బియ్యం పంపిణీ చేయడం జరిగిందని ఈఎంసీ ఫౌండేషన్ కార్యనిర్వాహకులు పి ఎడ్వర్డ్ అన్నారు. అదేవిధంగా ఈ ఫౌండేషన్ ద్వారా మరెన్నో ఇలాంటి సేవా కార్యక్రమాలు అనేక ప్రాంతాల్లో చేస్తూ ఉన్నామని, కాబట్టి ప్రతి ఒక్కరు ముందు రోజుల్లో ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం కోసం ప్రార్థించాలని కోరారు.




## వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని
# విజయవంతం చేయండి

వైసిపి నాయకులు కార్యకర్తలకు తెలుపునిచ్చిన
వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్

**పెనుకొండ జులై 03 సూర్య న్యూస్** నియోజకవర్గ కేంద్రంలోని వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయండని, గోరంట్ల మండల వై.యస్.సీ.పి. క్యాడర్ కు, అలాగే పెనుకొండ నియోజకవర్గంలోని పెనుకొండ, గోరంట్ల, పరిగి, సోమం దేపల్లి, రొద్దం, ఐదు మండలాల నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, పిలుపు నిచ్చిన జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్,మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి,పిలుపు మేరకు ప్రజలకు హామీ ఇచ్చి వాటిని గాలికి వదిలేసి మోసంతో గెలిచి సంవత్సరం పాటు హామీలు నెరవేర్చని కూటమి ప్రభుత్వం,పాలన తీరును నిరసిస్తూ రేపటి దినమున నియోజకవర్గం కేంద్రంలో జరగబోవుచున్న వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గోరంట్ల మండల వైసీపీ కార్యకర్తలకు, నాయకులకు శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్, పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి గోరంట్ల మండల వ్యాప్తంగా కార్యకర్తలు,నాయకులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## వంటశాల యాజమాన్యం పద్ధతుల పై శిక్షణ

**చౌడేపల్లి జూన్ 03 సూర్య న్యూస్:** మండల విద్యాశాఖ కార్యాలయం నందు మంగళవారం మండలంలోని అన్ని పాఠశాలల వంట యాజమాన్యం వారికి సమావేశమును నిర్వహించడం జరిగింది.ఈ సమావేశం మండల విద్యాశాఖ అధికారిణి ఆర్సి తిరుమలమ్మ అధ్యక్షత నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో వంట యాజమాన్యం వారికి వంటను వండునప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.ఈ సమావేశంలో మండలంలోని అన్ని పాఠశాల లకు సంబందించిన వంట యాజమాన్యం వారు మరియు మండల విద్యాశాఖ సిబ్బంది సిఆర్పిలు ఏ.సుబ్రహ్మణ్యం టి.రంజిత్ కుమార్ బి.రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.



# భక్తుల సౌకర్యాలు దగ్గరుండి పరివేక్షించిన ఈ.ఓ

**చౌడేపల్లి జూన్ 03 సూర్య న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రం, భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి బోయకొండ గంగమ్మ దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. ఇటు ఆంధ్రదేశ్ అటు కర్ణాటక,తమిళనాడు నుండి భక్తులు అధికంగా వచ్చారు,భక్తులు ఉదయం నుండి క్యూలైన్లలో అమ్మవారి మొక్కులు తీర్చుకోవడానికి బారులు తీరారు.ప్రధాన అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి మరియు ఉపకమీషనర్ ఏకాంబరం ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం ఉచిత ప్రసాదాల వద్ద, అమ్మ వారి పవిత్ర తీర్థము గత వారం నుండి మూలస్థానమ్మ వద్ద ఏర్పాటు చేయడం తో అధిక సంఖ్యలో తీర్థం బాటిళ్ళుఅమ్ముడు పోతున్నాయని, సిబ్బంది తెలియజేశారు.అక్కడ తోపులాటలు లేకుండా అందరూ క్యూలైన్లో వెళ్ళి ప్రసాదాలు తీసుకొనే విధముగా సిబ్బందిని ఆదేశించారు,అమ్మవారి బలిపీఠము వద్ద జంతుబలులను, అక్కడ గల సౌకర్యాలను,అలాగే తలల వేలం పాటవద్ద గల భక్తులతో చర్చించి,వేలం పాట సవ్యంగా జరుగుతున్నదా లేదా అనేవిషయాలపై,సిబ్బంది భక్తులతో మాట్లాడుతున్న తీరుపై భక్తులను అడిగి తెలుసుకున్నారు, కళ్యాణ కట్ట వద్ద భక్తులకు తలనీలాలు సమర్పించే భక్తులు టికెట్టు ద్వారానే తలనీలాలు సమర్పించాలనీ,ఎవరికీ అధనంగా పైకము చెల్లించవద్దని భక్తులకు తెలియజేశారు,కళ్యాణ కట్ట లో ఎవరైనాసిబ్బంది చేతివాటం ప్రదర్శినట్లు కార్యాలయం దృష్టికి వస్తే ఖచ్చితమైన చర్యలు ఉంటాయని కళ్యాణ కట్ట సిబ్బందిని హెచ్చరించడం జరిగింది, అంతే కాకుండా అనునిత్యం సమాచార కేంద్రం నుండి ఆలయ ప్రాంగణం లో జేబు దొంగలున్నారని, తమ విలువైన వస్తువులు జాగ్రత్తగా చూసుకో వాలని భక్తులకు హెచ్చరికలు చేశారు,ఎవరికైనా ఏదైనా అసౌకర్యం కలిగినా,ఎవరైనా పిల్లలు తప్పిపోయినా పరిపాలనా కార్యాలయం ఎదురుగా గల సమాచార కేంద్రం లో సంప్రదించాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఆయన వెంట సూపరింటెండెంట్ రామనాథం,సుధాకర్ రెడ్డి,మణి తదితరులు ఉన్నారు.




## నాపరాళ్ల ట్రాక్టర్ బోల్తా :వ్యక్తి మృతి

**పాణ్యం జూన్ 03 సూర్య న్యూస్:** పాణ్యం మండల పరిధిలోని నందివర్గం నుండి కొత్తూరు గ్రామం సమీపంలో గనుల నుంచి నాపరాయి బండలతో వస్తున్న ట్రాక్టర్ మంగళవారం అదుపు తప్పి బోల్తాపడటంతో శివారెడ్డి (55) మృతి చెందాడు.రసూల్ అనే మరో వ్యక్తికి బలమైన గాయాలు అయినాయి. అక్కడ చూసిన కొందరి స్థానికుల సమాచారం మేరకు అదుపుతప్పి ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడింది అని దీంతో రాళ్లపై కూర్చున్న ఇద్దరిలో ఒకరు అక్కడికక్కడే చనిపోగా మరొకరికి గాయాలు అయినాయని తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్ పరారీ లో ఉన్నాడు.మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.పంచనామ నిమిత్తం మృతదేహాన్ని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.




## ఉపాధిహామి పెండింగ్ బిల్లులు
# వెంటనే అందించాలి

..సిపియం వ్యకాసం డిమాండ్

**నార్పల జూన్ 03 సూర్య న్యూస్ :** నియోజకవర్గంలోని నార్పల మండలం కేశేపల్లి గ్రామ పంచాయి తీలో సిపియం నాయకులు,వ్యకాసం నాయకులు ఉపాధిహామి పనులు పరిశీలించి కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉపాధిహామి కూలీల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కూలీలకు పెండింగ్ లో వున్న 7 వారాల బిల్లులు వెంటనే చెలించాలని డిమాండ్ చేశారు.ఉపాధిహామి పనిదినాలను 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు.నార్పల మండలంను కరువు మండలంగా ప్రభుత్వం ప్రకటించిన కూలీలకు ఓరిగిందేమి లేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఏర్నాగప్ప,సిపియం మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు, ఉపాధిహామి కూలీలు తదితరులు పాల్గొన్నారు.



## 30 లక్షల పాత బకాయిలు విడుదల

**మహానంది జూన్ 03 సూర్య న్యూస్:** 30 లక్షల రూపాయల పాత బకాయిలను విడుదల చేసినట్లు మహానంది దేవస్థానం ఈవో నల్ల కాలువ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆలయంలో పనిచేస్తున్న 85 మంది ఏజెన్సీ సంబంధించి కి సంబంధించి మార్చి ,ఏప్రిల్ నెలలలో ఇవ్వాల్సిన జీతభత్యాలు విడుదల చేశామన్నారు. కమిషనర్ ఉత్తర్వుల మేరకు ఆలయ నిధులనుండి 30 లక్షలు రూపాయలు విడుదల చేయడం జరిగింది అన్నారు. మే నెల కు సంబంధించి ఏజెన్సీ సిబ్బందికి జీతభత్యాలు రెండు మూడు రోజుల్లో చెల్లిస్తామన్నారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీనివాసరెడ్డి నిర్ణయంతో ఏజెన్సీ సిబ్బంది ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలలుగా జీతాలు లేక ఇబ్బందులు పద్దామని ఇప్పుడు జీతాలు విడుదల అయ్యాయని తెలియడం సంతోషకర విషయం అని పేర్కొన్నారు.



## మలేరియా రహిత మండలంగా ఉంచుదాం

**నందవరం జూన్ 03 సూర్య న్యూస్** మలేరియా రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి, మలేరియా రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని,జిల్లా మలేరియా అధికారి నూకరాజు. అన్నారు. మంగళవారం నందవరం లో స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడిఓ పుల్లయ్య ,అధ్యక్షుతన, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎమ్ లు , ఆషా వర్కర్ల తో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్, ఇతర అంటువ్యాధులు ప్రబల కుండా చర్యలు తీసుకోవాలని, వడదెబ్బ తదితర వ్యాధుల వ్యాప్తి, అరికట్టడానికి తీసుకోవాల్సిన చర్యలపై స మీక్షించారు.మండలం లోని వ్యాధులు విజృంభించకుండా చూడాల్సిన బాధ్యత వైద్యాధికారులపైనే ఉందన్నారు. క్షేత్రస్థాయిలో వివిధ రకాల వ్యాధులకు అరికట్టడానికి తీసుకోవాల్సిన జాగ్రత చర్యలపై ప్రజలకు అవగాహన కలిగిం చాలన్నారు. అలాగే యాప్‌ల్లో అప్‌లోడ్ చేసేట ప్పుడు, ప్రభుత్వానికి నివేదికలను పంపించేట ప్పుడు, ఒకటికి రెండుసార్లు సరిచూసుకుని కచ్చితమైన వివరాలు పంపించాలన్నారు. వచ్చే వేసవిలో వడదెబ్బకు గురికాకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఈఒపీఆర్డ్ డీ సందీప్ , తదితరులు పాల్గొన్నారు.



## బాపూజీ నగర్‌లో డ్రైనేజీ కాలువ
# సమస్య పరిష్కారం

**మిర్యాలగూడ జూన్ 03 సూర్య న్యూస్** మిర్యాలగూడ పట్టణ ఉమ్మడి బాపూజీ నగర్ లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో లో పాత డ్రైనేజీ కాలువ శిధిల వ్యవస్థలో ఉన్న కారణంగా జామై డ్రైనేజీ వాటర్ అంతా రోడ్డు వెంబడి పారుతూ ఇళ్ల ముందర నీరు నిలుస్తుంది. విషయం తెలుసుకున్న వెంటనే ఉమ్మడి బాపూజీ నగర్ కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు పాతూరి ప్రసాద్,కొమ్మన నాగలక్ష్మి,టౌన్ సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్ మున్సిపల్ సిబ్బంది తో కలిసి హుటాహుటిన డ్రైనేజీ కాలువను క్లీన్ చేపించడం జరిగింది.వెంటనే స్పందించిన జవాన్ నాగరాజుకి,మున్సిపల్ సిబ్బందికి ఉమ్మడి బాపూజీ నగర్ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతూ పేర్కొన్నారు.




## ఇంటివద్దకు వెళ్ళి రేషన్ సరుకులు అందించిన ఆర్డీఓ కేశవ నాయుడు,తహశీల్దార్ బ్రహ్మయ్య


**శింగనమల జూన్ 03 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని షాపు నెంబర్ 28,సలకంచెరువు గ్రామంలోని రేషన్ షాపు నెంబర్ 18లలో 65 సంవత్సరాలు పైబడిన వారికి,వికలాంగులకు, మంచానికి పరిమితమైన రేషన్ కార్డు దారులకు అనంతపురం ఆర్డీఓ కేశవ నాయుడు,తహశీల్దార్ సాకే బ్రహ్మయ్య రేషన్ షాపు డీలర్లు,రెవెన్యూ సిబ్బంది,కూటమి నాయకులతో కలిసి రేషన్ సరుకులను అందించే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆర్డీఓ కేశవ నాయుడుమాట్లాడుతూ నడవలేక ఇబ్బందులు పడుతున్న వారి ఇంటివద్దకే రేషన్ సరుకులు అందించడం జరుగుతుందని తెలియజేశారు.అటువంటి వారు చౌక దుకాణాలకు వచ్చి సరుకులు తీసుకెళ్లాల్సిన అవసరం లేదన్నారు. చౌక దుకాణాలలో సరిపడా సరుకులు అందుబాటులో ఉన్నాయని, కార్డుదారులు ఎవరు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.




# చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యం

## పార్టీ కోసం కష్టపడే వారికి గుర్తింపు ఉంటుంది...వాల్మీకి సీనియర్ నాయకుడు కొండ గోవిందప్ప

**రాయలసీమ కోఆర్డినేటర్ జూన్ 03సూర్య న్యూస్:** రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో సాధ్యమని టిడిపి వాల్మీకి సీనియర్ నాయకుడు కొండ గోవిందప్ప పేర్కొన్నారు. మంగళవారం సూర్య న్యూస్ తో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ఎన్టీ రామారావు పార్టీ ఆవిర్భావం 1983 నుండి పార్టీ కోసం తాను పనిచేస్తున్నట్లు తెలిపారు. పార్టీ కోసం కష్టపడే వారికి కచ్చితంగా పార్టీలో గుర్తింపు ఉంటుందని వారికి సముచిత న్యాయం జరుగుతుందని కొండ గోవిందప్ప ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవల జడ్పిటిసి ఎన్నికల్లో అభ్యర్థిగా ఎంపికై అనివార్య కారణాలవల్ల విరమించుకున్నట్లు తెలిపారు. ప్రస్తుత ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ సహకారంతో చిప్పగిరి మండలం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో సిసి రోడ్లు డ్రైనేజీలో నిర్మించి అభివృద్ధికి నాంది పలికారు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్లో స్వర్ణాంధ్రప్రదేశ్గా మార్చడం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నాడన్నారు. తొందరలో జరగబోయే నామినేటెడ్ పోస్టులలో తమకు న్యాయం జరుగుతుందన్నారు. చంద్రబాబు అభివృద్ధిని చూసి ఓర్వలేని పార్టీలు ఎన్ని కుతంత్రాలు పడిన అభివృద్ధిని ఆపలేరు అన్నారు. ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ నియోజకవర్గంలో అందరినీ కలుపుకొని అభివృద్ధికి కృషి చేస్తున్నాడని కొనియాడారు. చిప్పగిరి మండలంలో తాను టిడిపి నాయకులు అందరితో కలిసి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నట్లు తెలిపారు. మున్ముందుకు ఎన్నో అభివృద్ధి పనులు చేస్తామన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కర్నూలు జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, సహకారంతో నామినేటెడ్ పోస్టులు భర్తీ జరుగుతాయని తమకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు చేసే అభివృద్ధి పనులు చూసి ఓర్వలేని వారు లేనిపోని విమర్శలు చేస్తున్నారని వీటిని ప్రజలు నమ్మరు అన్నారు. రాష్ట్రంలో కూటమి గాలి వీచడం ఎందుకు నిదర్శనం అన్నారు.





సూర్య



## రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట
# విత్తనాల పంపిణీ

**జగ్గయ్యపేట జూన్03 సూర్య న్యూస్ :** స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జగ్గయ్యపేట మండలంలోని రైతులకు యాభై శాతం రాయితీపైన పచ్చిరొట్ట విత్తనాలు




జీలుగ, పిల్లిపెసర విత్తనాలను స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మంగళవారం పంపిణీ చేశారు. రైతులు పచ్చి రొట్ట పైరు వేసి పూత దశలో నేలలో కలియదున్నటం వలన నేల సారం పెరిగి భూమిలో నత్రజని శాతం పెరుగుతుందని ఎమ్మెల్యే తెలియజేశారు. రైతులు అందరూ ప్రకృతి వ్యసాయం వైపుగా అడుగులు వేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కట్టా నరసింహా రావు, మైనేని రాధాకృష్ణ,యానాలా గోపి,కానూరి కిషోర్, తోట నాగమల్లేశ్వరరావు,ఏడీఏ భవాని,ఏఓ వరలక్ష్మి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వానికి...
# రోజులు దగ్గర పడ్డాయి

**ఎంపీ వైయస్.అవినాష్ రెడ్డి**


**పులివెందుల టౌన్ జూన్ 03సూర్య న్యూస్:** అబద్ధపు హామీలతో గద్దెనిక్కిన కూటమి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి



పేర్కొన్నారు. మంగళవారం తన నివాసంలో ప్రజా దర్బార్ నిర్వహించిన ఆయన అబద్ధపు హామీలతో కూటమి ప్రభుత్వం గద్దెనిక్కిందని ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కూటమి ప్రభుత్వానికి ఇక రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా వారి సమస్యలను విన్న ఆయన వాటి పరిష్కారానికై సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలో సమస్యలన్నిటికీ పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఈత పోటీలలో విజేతలను అభినందించిన
# ఎమ్మెల్యే తాతయ్య

**జగ్గయ్యపేట జూన్ 03 సూర్య న్యూస్ :** హైదరాబాద్, నల్లగండ్ల ఎపిస్టెమో వికాస్ లీడర్ షిప్ స్కూల్ వారు మే 31న నిర్వహించిన అండర్ 16 ఈతల పోటీలలో,జగ్గయ్యపేట



డ్రీమర్ స్విమ్మింగ్ అసోసియేషన్ ఫౌండర్ పొట్టాబత్తిన పాండు రంగా రావు, లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేసవి ఈత శిక్షణా తరగతులలో శిక్షణ పొందిన ముగ్గురు బాలురు, కోచ్ పొట్టాబత్తిన సందీప్ నేతృత్వంలో పోటీలలో పాల్గొని అద్భుత ప్రతిభ ప్రదర్శించి 2 పసిడి7 రజితం,5 కాంస్యం మొత్తం14 పతాకాలు సాదించారు, విజేతలను ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య నివాసంలో జరిగిన కార్యక్రమంలో శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర శ్రీరాం చిన్నబాబు విజేతలను అభినందించారు.పాలాది వివేక్ ,కూచిపూడి సుబ్రమణ్యశర్మ,కూచిపూడి రేవంత రామ్ మొత్తం14 పధకాలను సాధించారు.వెదుల పురి సైదా,నోముల రఘు,సోంలా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలి


**- కప్పట్రాళ్ల మల్లికార్జున**



**దేవనకొండ మే 03 సూర్య న్యూస్:** మండల పరిధిలోని కప్పట్రాళ్ల గ్రామంలో కూటమి ప్రభుత్వం రాయితీపై రైతులకు వేరుశనగ విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తూ డ్రిప్ ఇరిగేషన్, వ్యవసాయ పనిముట్లు, వేరుశనగ విత్తనాలు రాయితీపై ఇవ్వడం జరుగుతుందని రైతులందరూ తమ పాసుబుక్కు తీసుకొని సచివాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకుంటే ప్రతి రైతుకు మూడు వేరుశనగ బస్తాలు ఇస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఎ శివలింగం, తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద కౌలుట్లయ్య, రవికుమార్, గిడ్డయ్య, సురేంద్ర, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## 8 మందికి సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

**కొవ్వూరు జూన్ 03 సూర్య న్యూస్ :** కొవ్వూరు అసెంబ్లీ పరిధిలోని కొవ్వూరులో ఉన్న టిడిపి కార్యాలయం వద్ద ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కొవ్వూరు




చాగల్లు తాళ్లపూడి మండలాలకు చెందిన 8 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎం సహాయ నిధి అండగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు కంటమణి రామకృష్ణారావు ,సూర్యదేవర రంజిత్ కుమార్ , కాకర్ల వెంకటేశ్వర రావు మరియు టుమెన్ కమిటీ సభ్యులు, కూ టమి నాయకులు, ప్రజలు, కార్యకర్తలు పాల్గొనారు.

# పెద్దకొండేపూడిలో వెలుగులోకి వచ్చిన పురాతన దేవాలయం

**అవశేషాలు వెలుగులోకి వచ్చిన అమ్మవారి విగ్రహం**







**తూర్పుగోదావరి/సీతానగరం జూన్ 03సూర్య న్యూస్:** మండలంలోని పెద్దకొండేపూడి గ్రామ శివారులో పురాతన దేవాలయ అవశేషాలు వెలుగులోకి వచ్చాయి. వ్యవసాయ పనుల సందర్భంగా చోటుచేసుకున్న ఈ సంచలనాత్మక ఘటన స్థానికులను ఆశ్చర్యంలో ముంచెత్తింది. వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన ఓ రైతు తన వ్యవసాయ భూమిలో జెసిబితో నేల సదును చేయిస్తున్న సమయంలో భూమిలోంచి పెద్ద పెద్ద రాళ్లు, విగ్రహాలు వెలికి వచ్చాయి. వాటిలో ముఖ్యంగా ఒక అమ్మవారి విగ్రహం కనిపించడం పట్ల గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో స్పందించారు. పునాదిరాళ్లు, శిలాఫలకాలు, విగ్రహాల ఆవిర్భావం అక్కడ ఏదో కాలంలో పెద్ద దేవాలయం ఉండి ఉండవచ్చని సూచిస్తున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పురావస్తు శాఖ తక్షణమే రంగంలోకి దిగి ఈ పురాతన ఆలయంపై సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులు దీనిపై స్పందించాల్సిన అవసరం ఉందని, తవ్వకాలు చేపట్టి దేవాలయ చరిత్రను వెలికి తీయాలని గ్రామస్థుల కోరారు.

## ఎస్సీ కమీషన్ కార్యాలయంలో...
# పదవి బాధ్యతలు చేపట్టిన కె.ఎస్. జవహర్

**కొవ్వూరు జూన్ 03 సూర్య న్యూస్ :** విజయవాడ ఎస్సీ కార్యాలయంలో పదవిబాధ్యతలు చేపట్టిన కె.ఎస్. జవహర్ అనంతరం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అభినందన సభ



ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా జవహర్ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి కోసం చంద్రబాబు నాయుడు తన మీద నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు. అంతే కాకుండా గత ప్రభుత్వంలో అట్రాసిటీ కేసులలా కాకుండా ఎస్సీ, ఎస్టీలకు ఎటువంటి విఘాతం కలిగిన పార్టీలక తీతంగా తప్పకుండా న్యాయం జరిగేలాచూస్తానని అంతేకాకుండా దళితుల సంక్షేమం అభివృద్దే ప్రధాన ధ్యేయంగా ఎస్సీలకు అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సుజయకృష్ణరంగా రావు, నక్కా ఆనంద బాబు, మద్దిపాటి వెంకటరాజు, ఎంఎస్ రాజు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్,వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, బొడ్డు వెంకటరమణ చౌదరి, పిల్లిమాణిక్యాలరావు,బూరుగుపల్లి శేషారావు, పీతల సుజాత, బొరగం శ్రీనివాస్, రాయపాటి శైలజ, వర్ల రామయ్య, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు, కొవ్వూరు నియోజకవర్గయువనాయకులు రాజీవ్ కృష్ణ, నామా. సురేంద్రకుమార్, సిద్ధన రాధాకృష్ణ, మరియు భారీ ఎత్తున అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివాజీ విగ్రహావిష్కరణకు...
# మంత్రి సత్య కుమార్ కు ఆహ్వానం

**జగ్గయ్యపేట జూన్03 సూర్య న్యూస్ :** పట్టణంలోని దుర్గాపురం, తొర్రకుంటపాలెం ప్రాంతంలో ఏర్పాటుచేసిన చత్రపతి శివాజీ మహారాజ్ కాంస్య విగ్రహ ఆవిష్కరణలో



ముఖ్యఅతిథిగా రాష్ట్ర వైద్య విద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు శివాజీ విగ్రహ కోర్ కమిటీ ప్రతినిధులు ఆహ్వానాన్ని అందజేశారు. మంగళ వారం విజయవాడ సెక్రటేరియట్ లో మంత్రి చాంబర్లో రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ ను విగ్రహ కమిటీ ప్రతినిధులు నోముల రఘు,పిన్నం వెంగళరావు, పబ్బతి నరేంద్ర,, సంక భాస్కర్, అల్లి రవిచంద్, జగ్ తాప్ విష్ణువర్ధన్ లు కలసి ఈనెల తొమ్మిదో తారీకు చత్రపతి శివాజీ మహారాజ్ కాంస్య విగ్రహం ఆవిష్కరణలో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సత్కరించి శివాజీ మహారాజ్ మెమొంటోను అందజేశారు.

# బైక్ ర్యాలీని విజయవంతం చేయండి

**బొమ్మన శ్రీరామిరెడ్డి**



**శింగనమల జూన్ 03 సూర్య న్యూస్ :** నియోజకవర్గం లో నార్పల మండల కేంద్రంలో నేడు నిర్వహించే వెన్నుపోటు దినం కార్యక్రమం శింగనమల సమన్వయకర్త, మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వైసిపి సీనియర్ నాయకులు మాజీ డిసిఏంయస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు అనగా బుదవారం ఉదయం 9.30 గంటలకు శింగనమల మండల వైసిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు అందరు నాయనపల్లి క్రాసుకు చేరుకోవాలని కోరారు. నాయనపల్లి క్రాస్ నుండి నార్పల వరకు నిర్వహించు బైక్ ర్యాలీని వైసిపి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# వెన్నుపోటు దినం పోస్టర్ ను ఆవిష్కరణ

**ఏడాది పాలనలో ప్రజలకి చేసిన మంచిని ఒక్కటైనా చెప్పగలరా..!**

**తాళ్ళపూడి జూన్ 03 సూర్య న్యూస్ :** కూటమి ప్రభుత్వ వంచనకు పాల్పడిందని, సూపర్ సిక్స్ హామీలతో ప్రజలను మోసం చేశారంటూ తాళ్లపూడి మండలం వైఎస్ఆర్సిపి నాయకులు




మండిపడ్డారు తాళ్లపూడి మండలం రావురు పాడు గ్రామంలో వైకాపా మండల కన్వీనర్ కొలిశెట్టి నాగేశ్వరరావు అధ్యక్షతన వెన్నుపోటు దినం పోస్టర్ ను సోమవారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వైకాపా నాయకులు మాట్లాడుతూ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు వైఎస్ జగన్ 100 శాతం హామీలను అమలు చేశారనీ అటువంటి నాయకుడుని ప్రజలు కోల్పోయారు అని విచారం వ్యక్తం చేశారు రేపు అనగా 4 వ తారీఖున కొవ్వూరులో వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దేవం సర్పంచ్ తిగిరిపల్లి వెంకటరావు, వైఎస్ఆర్సిపి జిల్లా యాక్టివిటీ సెక్రటరీ వంబోలు పోసి బాబు, గ్రామ అధ్యక్షుడు బట్టు సుబ్బారావు, అన్నదేవరపేట సొసైటీ మాజీ అధ్యక్షులు పోసిన శ్రీకృష్ణదేవరాయులు, వైకాపా మాజీ మండల కన్వీనర్లు కుంటముక్కల కేశవ నారాయణ, కాకర్ల వెంకటేశ్వరరావు, పప్పుప్పుల నాని, నామా ప్రకాశం, ఎలిపే రాజు, లాయర్ నంద, నూతంగి సురేష్ మాజీ ఏఎంసీ చైర్మన్ వల్లభ శెట్టి శ్రీను, తిరుగుడు మెట్ట గ్రామ కన్వీనర్ వల్లభ శెట్టి చిన్ని, ఇంటి నాగేశ్వరరావు మరియు వైకాపా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాయనపాడు రైల్వేస్టేషన్ అభివృద్ధి సాకారం అయింది

**కొండపల్లి రాయనపాడు రైల్వేస్టేషన్లను పరిశీలించిన ఎంపీ కేశినేని శివనాథ్ -ఎమ్మెల్యే కృష్ణప్రసాద్**

**ఎన్టీఆర్ బ్యూరో జూన్ 03 సూర్య న్యూస్:** అమృత్ భారత్ పథకం కింద మైలవరం నియోజకవర్గంలోని రాయనపాడు రైల్వేస్టేషన్ అభివృద్ధి సాకారం అయిందని, ఇదేవిధంగా కొండపల్లి రైల్వేస్టేషన్ అభివృద్ధికి కూడా కృషి చేస్తానని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. మైలవరం నియోజకవర్గ పరిధిలోని కొండపల్లి, రాయనపాడు రైల్వేస్టేషన్లను, ఆయా స్టేషన్లో పరిధిలోని సమస్యలను విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) తో కలిసి ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ విజయవాడ రైల్వే స్టేషన్ లో రద్దీ తగ్గించి ప్రయాణికులను వేగంగా గమ్యస్థానాలకు చేర్చేలా రైల్వేశాఖ రాయనపాడు స్టేషన్ను మోడల్ గా తీర్చిదిద్దిందన్నారు. ప్రధాన స్టేషన్ల తరహాలోనే సదుపాయాలు కల్పించారన్నారు. రూ.12.13 కోట్ల వ్యయంతో రాయనపాడు రైల్వేస్టేషన్ పనులు పూర్తి చేశారన్నారు. ప్లాట్‌ఫాంల నిర్మాణం, వెయిటింగ్ హాల్, టికెట్ కౌంటర్, స్టేషన్ మాస్టర్ గదిని నిర్మించారు. అలాగే ప్రయాణికులు కూర్చునేందుకు బల్లలు, ఫ్లోరింగ్, గ్రీనరీ ఏర్పాటు చేశారన్నారు. ఇక్కడినుంచి ప్రయాణికులకు రవాణా సౌకర్యాలు కల్పించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. కొండపల్లి రైల్వేస్టేషన్లో కనీస వసతులు కూడా లేక ప్రయాణికులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఎంతో ప్రఖ్యాత చరిత్ర కలిగిన కొండపల్లి రైల్వేస్టేషన్ ఇంతవరకు పూర్తిస్థాయిలో అభివృద్ధికి



నోచుకోకపోవటం దురదృష్టకరమన్నారు. దీన్ని అభివృద్ధి చేసేందుకు ఎంపీ తో కలిసి తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి కూడా తీసుకెళ్తానన్నారు. కొండపల్లి ఎస్టీ కాలనీలో డ్రైనేజీ పరిశీలన. కొండపల్లి ఎస్టి కాలనీ వద్ద రైల్వే లైన్ కింద డ్రైనేజీని కూడా ఎంపీ తో కలసి ఎమ్మెల్యే కృష్ణప్రసాదు పరిశీలించారు. పూడికను తొలగించక పోవడం వల్ల, అకస్మాత్తుగా కురిసిన వర్షాల వల్ల డ్రైనేజీ నీటితోపాటు వరదనీరు ఉప్పొంగి సమీప గృహాలు వరద ముంపునకు గురవుతున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. త్వరలోనే ఆర్.ఓ.బిల నిర్మాణం. కొండపల్లి వద్ద లెవల్ క్రాసింగ్ (ఎల్.సి) 140 వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి (%=ాదీ%), ఇబ్రహీంపట్నం మండలంలోని ఈలప్రోలు వద్ద ఎల్.సి 147 వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి (%=ాదీ%), నిర్మాణ పనులను అతిత్వరలోనే ప్రారంభిస్తారని వెల్లడించారు. గొల్లపూడి ఆర్.ఓ.బి వద్ద డ్రైనేజీ పనుల పరిశీలన. తొలుత గొల్లపూడి ఆర్వోబి వద్ద డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. ఇక్కడ కొన్ని సాంకేతిక కారణాలవల్ల డ్రైనేజీ నీరు పారుదల సౌకర్యం సక్రమంగా లేదని గుర్తించారు. ఈ సమస్యను కూడా రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఎంపీ చిన్ని కూడా విచ్చేసి ఈ రైల్వే స్టేషన్ పరిధిలో సమస్యలను స్వయంగా పరిశీలించారని, ఆయన కూడా రైల్వే శాఖ మంత్రి తో పాటు, ఉన్నత అధికారులకు, కేంద్ర ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యలపై విజ్ఞప్తి చేస్తారని పేర్కొన్నారు. రైల్వే డి.ఆర్.ఎంతో సమావేశంలో ఈ సమస్యలు అన్నిటినీ ప్రస్తావించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి శ్ర అక్కల రామ్మోహనరావు (గాంధీ) , మైలవరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల) , ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## వెన్నుపోటు దినం ర్యాలీని
# విజయవంతం చేద్దాం

**వైఎస్ఆర్సీపీ యువజన విభాగం అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి**

**పులివెందుల టౌన్ జూన్ 03సూర్య న్యూస్:** వైఎస్ఆర్సీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి నేతృత్వంలో జూన్ 4 వ తేదీ



అనగా రేపు పులివెందులలో జరగ బోయే వెన్నుపోటు దినం కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని వైఎస్ఆర్సీపీ పులివెందుల నియోజ కవర్గ యువజన విభాగం అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి లు పిలుపునిచ్చారు. ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ మరియు 133 హామీలతో ప్రజాగళం ఉమ్మడి మేనిఫెస్టో 2024 ఎన్నికల్లో చూపెట్టి అధికారం చేపట్టి ఏడాది కావస్తున్న ఏ ఒక్క హామీ నెరవేర్చకపోగా ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్న వైనాన్నీ ఎండకడుతూ రేపు పులివెందులలో జరుగు వెన్నుపోటు దినం కార్యక్రమంలో నియోజకవర్గ యువత, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని వైఎస్ఆర్సీపీ యువజన విభాగం నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన కార్యకర్తలు తేజ, రాకేష్, మల్లి, జగన్, హరి, పవన్, గణేష్, దాదావల్లీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే వెన్నుపోటు కార్యక్రమాన్ని ప్రజల
# విజయవంతం చేయాలి

**మండల కన్వీనర్ కాటంరెడ్డి నవీన్ రెడ్డి**

**విడవలూరు జూన్ 03 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని విడవలూరు మండలం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి. మాజీ మంత్రివర్యులు నల్లపురెడ్డి



ప్రసన్నకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు నేడుకోవూరులో జరగబో యే వెన్నుపోటు దినాన్ని జయప్రదం చేయాలని వైఎస్ఆర్సిపి మండలం కన్వీనర్ కాటంరెడ్డి నవీన్ రెడ్డి మాట్లాడుతూ. రాష్ట్రప్రభుత్వం సూపర్ సెక్స్ పథకాలను సేవను కూడా చేయలేని పరిస్థితిలో ఉంటూ ప్రజల అభివృద్ధి చేస్తామని సభలో డబ్బులు కొట్టుకుంటున్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పిన మాటల్లో ఇప్పటివరకు కూడా ఏ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందలేదని ఆయన ఆలోచించారు. ఇటీవల మహానాడు కార్యక్రమం ఏర్పాటు చేసి భజన చేసేటప్పుడు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎంతోమంది యువత యువకులు ఉపాధి కోల్పోతున్నారు కోవూరులో నాలుగవ తేదీ జరిగే వెన్నుపోటు కార్యక్రమాన్ని మండల కమిటీ సభ్యులు విజయవంతం చేయాలని తెలియజేశారు.


## ప్రతి కుటుంబాన్ని పిఎం సూర్య ఘర్ పథకం క్రింద
# నమోదు చేయండి

**ఋణ మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల జూన్ 03 సూర్య న్యూస్:** జిల్లాలో ప్రతి కుటుంబాన్ని పిఎం సూర్య ఘర్ పథకం క్రింద నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు.






మంగళవారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పీఎం సూర్య ఘర్ పథకం అమలుపై ఏపీఎస్పీడీసీఎల్ ఇంజనీర్లు, ఎనర్జీ అసిస్టెంట్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీఎం సూర్య ఘర్ పథకం క్రింద నమోదు చేసుకున్న దరఖాస్తులలో 458 దరఖాస్తులు కన్వర్ట్ అయి సంబంధిత వెండర్ నుండి కమీషనింగ్ కు వెళ్లాయన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 97 వేల మంది ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు సూర్యఘర్ సోలార్ ప్యానల్స్ కనెక్షన్ కోసం పేర్ల నమోదు చేసుకున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీలు మినహా పిఎం సూర్య ఘర్ పథకం క్రింద దాదాపు 20 వేల మంది రిజిస్టర్ చేసుకోవడం జరిగిందన్నారు. రిజిస్ట్రేషన్ అయి కన్వర్ట్ కింద ఉన్న 1513 దరఖాస్తులను కమీషనింగ్ ఈనెలాఖరిలోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులలో మరో 1513 దరఖాస్తులు కమీషనింగ్ కోసం వెండర్ కు రావాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను కమీషనింగ్ చేసేందుకు వెండర్లు చర్యలు తీసుకునేలా ఏపీఎస్పీడీసీఎల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా మిగిలిన దరఖాస్తులను త్వరితగతిన వెండర్ వద్దకు కమీషనింగ్ కు పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. దరఖాస్తుదారులకు బ్యాంకుకు అనుసంధానం చేసి రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న 27 బ్యాంకులకు 27 గ్రామాలు కేటాయించి రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. పిఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం కల్పించి ప్రజల్లో అవగాహన తీసుకొని రావాలని ఎనర్జీ అసిస్టెంట్లను కలెక్టర్ ఆదేశించారు. బ్యాంకుల ద్వారా అందజేసే రుణాల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. అదే విధంగా పాండురంగాపురం గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని పిఎం సూర్య ఘర్ పథకం క్రింద తీసుకొని రావాలన్నదే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఏపీఎస్పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీరు సుధాకర్ పాల్గొన్నారు.

## గురిమెళ్ళ,వెంకటాపురంలో భూ భారతి సదస్సులు- తహశీల్దార్ నాగరాజు



**మహబూబాబాద్ జూన్ 03 సూర్య న్యూస్:** మండలంలోని గురిమెళ్ళ, వెంకటాపురం రెవిన్యూ గ్రామాలలో భూ భారతి చట్టం పై రెవెన్యూ సదస్సు మంగళవారం మండల తహసిల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని రైతులు తమ భూ సమస్యలపై ఫిర్యాదులను అందజేసినట్లు తెలిపారు. గురిమల్ల రెవెన్యూ గ్రామం నుండి 42 రైతులు సాదా బైనమా, వారసత్వము, గతంలో పట్టా చేయాలని పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలించి భూమి హక్కు పత్రం కల్పించాలని దరఖాస్తులను అందించారని తెలిపారు. వెంకటాపురం రెవెన్యూ గ్రామం నుండి 9 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులో ఆర్.ఐ సందీప్,సిబ్బంది వెంకన్న, రైతులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యోగాంధ్ర ను విజయవంతం చేద్దాం

**-ఆర్డీఓ భవాని పిలుపు**

**చౌడేపల్లి జూన్ 03 సూర్య న్యూస్:** అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని యావత్ ప్రపంచం నేడు సమధికోత్సాహంతో వూరూరా ఉత్సవంలా జరుపుకొంటోందని ఇది సంపూర్ణ ఆరోగ్యానికి నిజమైన స్ఫూర్తి అవుతుందని పరిపూర్ణ మానవుడి ఆవిష్కారానికి నిజమైన మార్గమని ఇది మహ రాజ మార్గం మన మహద్భాగ్య యోగం యోగ సాధన పురాతనమైనదే అయినా..దీని అవసరం ఈ ఆధునిక కాలంలోనే ఎక్కువ అభివృద్ధి, ఆధునికతలంటూ మనం ప్రకృతికి దూరమైపోతూ నానాటికీ మరింతగా దిగజారిపోతున్నామని, మనసుకు ప్రశాంతత లేదని,ఒంటికి వ్యాయామం లేదని. నేటి మనం ఎదుర్కొంటున్న సకల రుగ్మతలకూ ఇదే మూలమని. నేడు ఒంటికి వ్యాయామం ఎంత ముఖ్యమో మనసుకు శుద్ధీ అంతే ముఖ్యమని. ఏకకాలంలో ఈ రెంటినీ సాధించేందుకు 'యోగా'ను మించిన ఔషధం లేదని ఆరోగ్యం అంటే మనందరం ఇదేదో శరీరానికి సంబంధించినదే



అనుకుంటామని కానీ నిజమైన ఆరోగ్యానికి మూలాలు మనసులో ఉంటాయని. మనసు నిర్మలంగా, నిశ్చలంగా ఉన్న చోట వ్యాధులకు ఆస్కారం చాలా తక్కువ. శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యంగా ఉంటేనే మనం 'సంపూర్ణ ఆరోగ్యం తో ఉన్నట్టు మనం రకరకాల వ్యాయామాలు చెయ్యొచ్చునని పుష్టినిచ్చే ఆహారం తీసుకోవచ్చు..మందులేసుకోవచ్చు ఎన్ని చేసినా ఇవన్నీ కూడా శరీరాన్ని తప్పించి మన మనసును తాకలేవు. మనసును కూడా స్పృశించి..శరీరాన్నీ, మనస్సునూ సమతౌల్యంలోకి తెచ్చే అమోఘ పనితనమని రెవిన్యూ డివిజన్ అధికారిణి భవాని అన్నారు.జూన్ తొమ్మిది న బోయకొండ గంగమ్మ దేవస్థానం వద్ద ప్రపంచ యోగా దినోత్సవ సందర్భంగా సుమారు వెయ్యి మందితో యోగా దినోత్సవం చేయుటకు ఏర్పాట్లుపరిశీలించారు. ఈ కార్యక్రమం లో మండలం పరిషత్ అభివృద్ధి అధికారిణి లీలా మాధవి, తాహాశిల్దార్ హనుమంతు,ఏ.పి.యం సుబ్రమణ్యం,సి.సి.లు సుగుణ, రమేష్ లు,ఉపాధి హామీ ఏ.పి.ఓ చిన్న రెడ్డెమ్మ,టి.ఎ లు ధనుంజయ, మహేష్ లు పాల్గొన్నారు.

## తల్లి బిడ్డలకు మెరుగైన
# సేవలు అందించండి

**గుంతకల్లు జూన్ 03 సూర్య న్యూస్ :** ఆశా డే సందర్భంగా అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ తిలక్ నగర్ నందు డాక్టర్ సి. శ్రీనివాసరెడ్డి డీ.పి.ఎమ్.ఓ (డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ మానిటరింగ్




ఆఫీసర్) హాజరయ్యి ఈ కార్యక్ర మంలో ఆశాలకు రక్తహీనత కలిగిన గర్భవతులకు గురించి ఏ విధంగా ఫాలోఅప్ చేయాలి అదే విధంగా రక్తహీనత కలిగిన గర్భవతులను ఏ.ఎన్.ఎం లు ఏ విధంగా ఫాలో అప్ చేయాలి మరియు కిల్కారి యాప్ గురించి సవివరంగా తెలియజేశారు. అదేవిధంగా ప్రజలు తమ వంతు బాధ్యతగా ఏ.బి.హెచ్.ఏ ఐడిని చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే బాల్య వివాహాలపై టీనేజీ ప్రెగ్నెన్సీ లపై మరియు పి.సి.పి.ఎన్.డి.టి చట్టం గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై సమీక్షించి, అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిపీ యూనిట్ డాక్టర్ అరుణ, హరిత మరియు అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్స్ స్వాతి, సంజిద , సజీవ్, రఘునందన్ ఆరోగ్య విద్యాబోధకుడు వేణుగోపాల్, సూపర్వైజర్ పద్మలత ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన...
# నాణ్యమైన విత్తనం

**లాభసాటి వ్యవసాయనికి సోపానం- కే.వి.కే శాస్త్రవేత్త క్రాంతి కుమార్**

**మహబూబాబాద్ జూన్ 03 సూర్య న్యూస్:** పంటల సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి, జయశంకర్ వ్యవసాయ వర్సిటీ( ఖరీఫ్) వానాకాలం నాణ్యమైన విత్తనం



-రైతన్నకు నేస్తం'అనే ఒక వినూత్న కార్యక్రమం చేపట్టిందని మండల వ్యవసాయ అధికారి రాంజి తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి రెవిన్యూ గ్రామంలో ముగ్గురు రైతులకు వ్యవసాయ పరిశోధన ద్వారా ఉత్పత్తి చేయబడిన నాణ్యమైన విత్తనాలను సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేవికే శాస్త్రవేత్త బి.క్రాంతి కుమార్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రైతులతో ఈ నాణ్యమైన విత్తనాన్ని రైతులు సాగు చేసిన తదుపరి పంట ద్వారా ఉత్పత్తి అయిన విత్తనాన్ని తోటి రైతులకు తక్కువ ధరకు అందచేయాలని అన్నారు. ఎంపిక చేయబడిన రైతులకు విత్తన ఉత్పత్తి పై వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా సలహాలు, సూచనలు చేశారు. ఈ పథకం ద్వారా రానున్న రెండు మూడు సంవత్సరాలలో ప్రతి గ్రామాన విత్తన స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రము విత్తన భద్రతలో మిగతా రాష్ట్రాలకు ఆదర్శ%శీ%గా నిలవాలన్నదే ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హక్కులుతో కిశోరి బాలికలు భవిష్యత్ ప్రణాళిక
# ఏర్పాటు చేసుకోవాలి

**రావులపాలెం జూన్ 03 సూర్య న్యూస్:** ప్రతీ ఒక్క కిషోరి బాలిక హక్కులు తెలుసుకొని భవిష్యత్ ప్రణాళికలు ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలని యునిసెఫ్ ప్రతినిధి కుమారి



మేరీజోన్స్ తెలిపారు. మంగళ వారం స్థానిక మండలపరిషత్ సమావేశపు మందిరంలో కొత్తపేట సిడిపిఓ ఎ గజలక్ష్మి అధ్యక్షతన సూపర్ వైజర్లు ఆధ్వర్యంలో జరిగిన కిషోరి బాలికల సాధికారత శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యునిసెఫ్ ప్రతినిధి కుమారి మేరీ జోన్స్,మహిళా శిశు సంక్షేమ అధికారి బి శాంత హాజరయ్యారు. ఈసందర్భంగా యునిసెఫ్ ప్రతినిధి మాట్లాడుతూ కిషోరి వికాసం-వేసవి శిక్షణా కార్యక్రమాలు కిషోరి బాలికలకు దోహదంచేస్తాయన్నారు. కిషోరి బాలికలు నాయకత్వం సాధికారత పై ప్రత్యేక దృష్టిసారించి హక్కులు తెలుసుకొని భవిష్యత్ ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కిషోరి బాలికలు ఈశిక్షణా తరగతులు ద్వారా నైపుణ్యం పై అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిడి బి శాంత మాట్లాడుతూడాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో '388 వికాసం సమ్మర్ యాక్షన్ ప్లాన్' కింద కిశోరి బాలికల సాధికారతను లక్ష్యంగా చేసుకుని ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమం మే 2వ తేది నుంచి ప్రతి మంగళవారం, శుక్రవారం కొత్తపేట ఐసిడిఎస్ ప్రాజెక్టుపరిధిలోని గ్రామాల్లోనిర్వహించబడుతోందన్నారు. శిక్షణ ద్వారా కిశోరి బాలికలు భవిష్యత్ కు మార్గం ఏర్పాటు చేసుకోవాలన్నారు. 10వ గ్రామ స్థాయి శిక్షణ కమిటీ సభ్యులు అంగన్వాడీ కార్యకర్తలు,ఎఎన్ఎం లు,జిఎంఎస్ కె లు,విఓఏలు శిక్షణను నిర్వహించారు. అలాగే రావులపాలెం, జొన్నాడలో జరుగుతున్న కిషోరి వికాసం శిక్షణా తరగతులను వారు పరిశీలించారు. బాలికలతో సంభాషణ అభిప్రాయాలు చర్చతో స్పందన కలిగించారు. ఈకార్యక్రమంలో డిసిపిఓ ఉమలక్ష్మి,సూపర్ వైజర్లుహిమశ్రీ, నాగసత్యవేణి, ఫాతిమా బేగం,ఎఎన్ఎం లు,జిఎంఎస్ కె లు, అంగన్వాడీ కార్యకర్తలు,అధిక సంఖ్యలో కిషోరి బాలికలు పాల్గొన్నారు.

# ఎన్ని పోటు దినం ఎందుకు..?

**తెలుగుదేశం పార్టీ మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు తువ్వరా ప్రవీణ్**

**కొడవలూరు జూన్ 03 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని కొడవలూరు లో తెలుగుదేశం పార్టీ మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు తువ్వర ప్రవీణ్ మీడియాసమావేశంనిర్వహించారు.



ఈకార్యక్రమంలోమాట్లాడుతూప్రజలకు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం మంచిచేస్తున్నందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు దినం నిర్వహిస్తుందనిప్రజలకు మంచి చేయడం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఇష్టం ఇష్టం లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టగానే తొలి సంతకం వృద్ధా పెన్షన్ వితంతు పెన్షన్ల మీద 3000 రూపాయలు ఉన్న దాన్ని 4000 రూపాయలు చేసినందుకు మీ వెన్నుపోటు చేస్తున్నారాకోవూరు నియోజకవర్గ శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోడవలూరు మండలంలో పది నెలలకే మూడు కోట్ల రూపాయలు అభివృద్ధి కార్యక్రమాల కొరకు తీసుకురావడం అలాగేఒకటో తేదీ ఆదివారం వచ్చినందుకు ముందు రోజే వృద్ధాప్య పెన్షన్ వికలాంగుల పెన్షన్ వితంతువుల పెన్షన్ పంపిణీ చేయడంఈనెల జూన్ 12వ తేదీకి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకుని కుటుంబంలో ఎంత మంది పిల్లలు చదువుకుంటే వారికి 15000 వేల రూపాయలు వేస్తున్నందుకు మీలాగా 15000 ఇస్తానని 13000 వేసే దాఖలాలు చేయడం లేదనిఈనెల అన్నదాత సుఖీభవ ప్రధకం ద్వారా ప్రతి రైతుకు ఎకరా ఉన్న అరెకరా ఉన్న కేంద్ర ప్రభుత్వం 6000 రాష్ట్ర ప్రభుత్వం 14000 మొత్తం 20000రైతు అకౌంట్లో జమ చేస్తుందనిపదిమందికి పట్టుడు అన్నం పెట్టే అన్న క్యాంటీన్ మూసివేసిన ఘన చరిత్ర కలిగిన గత ఐదు సంవత్సరంలో పనిచేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విను వెంటనే తెరిపించి 5కే భోజనం వసతి కల్పించారని ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు చేస్తుంటే మీకు కనపడలేదా అని ప్రశ్నించిన అన్ని చేస్తున్న గాని వెన్నుపోటు దినమని ప్రకటించటం మార్చుకోవాలని అన్నారు అలాగే గుంతల మాయమైన రోడ్లను గుంతలు లేకుండా చేశారని ఉద్యోగం లేని వాళ్లకు ఉద్యోగాలు ఇచ్చారని అన్నారు ఇకనైనా బుద్ధి తెచ్చుకోండి అని కోరారు.

# మలేరియా నివారణ పై అవగాహన సదస్సు

**హిందూపురం జూన్ 03సూర్య న్యూస్ :** నియోజకవర్గం పరిధిలోని లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మండల వైద్యాధికారి ఆధ్వర్యం లో ఆశ కార్యకర్తల సమావేశం మరియు మలేరియా నివారణ మాసోత్సవాలు లో భాగంగా మలేరియా నివారణ పైన అవగాహన సమావేశం, గ్రామము నందు ర్యాలీ నిర్వహించడం జరిగినది. వర్షాకాలం ప్రారంభం అయినందు వలన మలేరియా నివారణకు అవసరమైన సూచనలు తెలియచేసారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగ ఉంచుకోవాలని మరియు వ్యక్తిగత పరిశుభ్రత పాటించవలెను. ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిలువ లేకుండా చూసుకోవలెను, అలాగే కొబ్బరి చిప్పలు, పాత టైర్ లు, రోళ్ళు మొదలైన వాటిలో నీరు నిలువ లేకుండా




చేసుకోవడము వలన దోమలు గుడ్లు పెట్టీ, లార్వ దశకు రాకుండానే నాశనం చేయవచ్చు, దోమల వ్యాప్తి నీ అరికట్ట వచ్చును. ఇంటి ఆవరణ లో వేపాకు పొగ వేయడం ద్వారా దోమలను అరికట్టవచ్చు పడుకున్నపుడు దోమతేరలను వాడడం వలన దోమ కాటు నుండి రక్షణ పొందవచ్చును ప్రతి శుక్రవారం డ్రై డే- ఫ్రైడే పాటించడం వలన దోమల వ్యాప్తిని అరికట్ట వచ్చును. ఎవరికైనా మూడు రోజుల నుండి చలి తో కూడిన జ్వరము వున్న యెడల సమీప హాస్పిటల్ లో చికిత్స చేయించుకొనవలెనని వైద్యాధికారి తెలియచేసారు. కార్యక్రమంలో సుబ్రమన్యం, భాగ్యలక్ష్మీ,లు, ఆరోగ్య మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య

బుధవారం 04 జూన్, 2025

### ఎన్టీఆర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న

## టిడిపి ఇన్చార్జ్ కడ చైర్మన్ రూపానంద రెడ్డి

**రైల్వే కోడూరు జూన్ 03 సూర్య న్యూస్:** చిట్వేల్ మండలం నక్కలపల్లి గ్రామంలో నూతన ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ చిట్వేల్ మండలం, నక్కలపల్లి గ్రామంలో టీడీపీ



పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా యువ నటుడు నారా రోహిత్ హాజరై తన చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కడ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి పాల్గొన్నారు. నాయుకులు స్థానిక ప్రజలు టీడీపీ కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై ఈ వేడుకను విజయవంతం చేశారు. ఈ విగ్రహ ఆవిష్కరణ ద్వారా ఎన్టీఆర్ సేవలు తెలుగు ప్రజల కోసం చేసిన కృషిని యువతకు పరిచయం చేయాలని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

### నాటు సారా స్థావరాలపై...

## ఎక్సైజ్ అధికారులు ఉక్కుపాదం

**దేవరపల్లి ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు నేతృత్వంలో ఆకస్మిక దాడులు**

**తూర్పుగోదావరి /గోపాలపురం జూన్ 03సూర్య న్యూస్:** నాటు సారా తయారీ, రవాణా, విక్రయంపై ఎక్సైజ్ శాఖ ఉక్కుపాదం మోపింది. గోపాలపురం మండలం కరగపాడులో





నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ సీఐ బి. శ్రీనివాస రావు తన సిబ్బందితో కలిసి ఆకస్మిక దాడులు నిర్వహిం చారు. ఈ దాడుల సందర్భంగా నాటు సారా తయారీలో ఉపయో గించే సామాగ్రి తో పాటు సుమారు 400 లీటర్ల బెల్లం ఊటను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా బుచ్చయ్యపాలెం గ్రామంలో నాటు సారా విక్రయిస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా పీడీ యాక్ట్ కేసులు వచ్చేస్తాయని సీఐ శ్రీనివాసరావు స్పష్టం చేశారు. నాటు సారా నిర్మూలన కోసం ప్రజలు కూడా సహకరించాలని ఆయన విజ్ఞప్తిచేశారు. నాటు సారాతో ఆరోగ్యానికే కాక, సమాజానికి కూడా ప్రమాదముందని, ఎవరైనా ఇటువంటి చర్యల్లో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ శాఖ హెచ్చరిస్తోంది తెలియజేశారు.

### నకిలీ పత్తి విత్తనాలను అమ్మినట్లు తెలిస్తే

## చర్యలు తప్పవు

**- ఏవో ఆనంద్ లోక్ దళ్**

**హొళగుంద జూన్ 03 సూర్య న్యూస్:** మండలంలో అక్రమంగా నకిలీ విత్తనాలను అమ్మినట్లు తెలిస్తే అట్టి వారిపై చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి ఆనంద్



లోకదళ్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని పత్తి పండించే రైతులంతా కచ్చితంగా లైసెన్సుడు సీడు వ్యాపారుల వద్దే పత్తి విత్తనాలను కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. అదేవిధంగా పత్తి విత్తనాలను కొన్న రైతులు కచ్చితంగా డీలర్ నుండి రసీదులను పొందాలన్నారు. ఎవరైనా అక్రమంగా నకిలీ విత్తనాలను అమ్మినట్లు తన దృష్టికి తీసుకువస్తే అలాంటి వ్యాపారుల లైసెన్సులను రద్దు చేస్తామన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్క లైసెన్సు డీలరు రైతులకు వారు తీసుకున్న వస్తువులపై జిఎస్టి బిల్లులను రైతుకు అందివ్వాలన్నారు. అలాగే డీలర్ షాపుల వద్ద ధరల పట్టికను చూపే బోర్డును సైతం ఏర్పాటు చేయాలన్నారు. నకిలీ విత్తనాలపై తాము ఇప్పటికే మండలంలోని ఆయా గ్రామాలలో రైతులకు తమ సిబ్బంది చేత అవగాహన కల్పించామని, రైతులు తక్కువ ధర అంటూ మోసపోయి తీరా పంట దిగుబడి సమయంలో నష్టపోరాదని సూచించారు. కావున నకిలీ పత్తి విత్తనాలు అమ్మినట్లు తమ దృష్టికి వస్తే కచ్చితంగా శాఖాపురం అనే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

### సాయి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతకు

## ట్రోఫీ అందజేసిన బత్తుల వెంకటలక్ష్మి

**యువత చెడు వ్యసనాలకు లోనవకుండా ఉండేందుకు ఈలాంటి క్రీడా టోర్నమెంట్లు దోహదపడతాయి**

**తూర్పుగోదావరి /సీతానగరం జూన్ 03సూర్య న్యూస్:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం లో రాజానగరం శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ చేతుల మీదుగా అట్టహాసంగా



ప్రారంభమైన సాయి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ లో హోరా హోరి గా జరిగిన ఫైనల్ మ్యాచ్ ను తిలకించేందుకు జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు స్టేట్ కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకట లక్ష్మి ముఖ్య అతిధి గా హాజరయ్యారు. అనంతరం ఈ టోర్నీలో విన్నర్ అయిన రఘుదేవపురం టీం నకు మొదటి ప్రైజ్ మనీ గా రూ. 50000 లు, రన్నర్ అయిన గాడాల టీం నకు రూ. 25000 లు, కన్సోలేషన్ టీం సీతానగరం టీం నకు రూ. 10000 లు ను జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు స్టేట్ కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకట లక్ష్మి అందజేశారు. ఈ సందర్భంగా బత్తుల వెంకట లక్ష్మి మాట్లాడుతూ యువత క్రీడల వైపు మొగ్గుచూపి శారీరకంగా మానసికంగా అభివృద్ధి చెందాలని క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని అన్నారు. అంతే కాకుండా యువత ఎలాంటి చెడు వ్యసనాలకు లోనవకుండా ఉండేందుకు ఈలాంటి క్రీడా టోర్నమెంట్లు దోహదపడతాయని పేర్కొన్నారు. టోర్నమెంట్ నిర్వహణకు రాజానగరం శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ తన వంతు ప్రోత్సాహంగా యువతలో ఉత్సాహం పెంచేందుకు రూ. 100000 లు విరాళం గా ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన యువకులను బత్తుల వెంకట లక్ష్మి అభినందించారు. ఈ టోర్నీలో రాణించిన వారు మున్ముందు పాల్గొనే పెద్ద పెద్ద టోర్నీలలో కూడా ప్రతి క్రీడాకారుడికి భవిష్యత్తులో మెరుగైన అవకాశాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వలవల రాజా, కుచర్ల చంటి, సిపిఐ ఎంఎల్ పార్టీ పలివెల వీరబాబు, స్థానిక ఎస్సై రామ్ కుమార్, జనసేన పార్టీ మండల ఇంచార్జ్ మట్ట వెంకటేశ్వరరావు, కుంచె భాస్కర్ రావు, జనసేన పార్టీ వీర మహిళలు పలువురు రాజకీయ నాయకులు, క్రీడా ప్రియులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

**ఇందుకూరుపేట జూన్ 03 సూర్య న్యూస్** దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరు యోగ భాగం చేసుకోవాలని కోరారు







కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఇందుకూరుపేట మండలం మైపాడు బీచ్ వద్ద ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో ఆమె ఇంచార్జ్ కలెక్టర్ కార్తీక్ తో కలిసి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు నందుకొని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో 2000 మందికి పైగా పాల్గొన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మైపాడు సముద్ర తీరంలో నిర్వహించిన ఈ మెగా ఈవెంట్ లో ఆయుష్ మరియు యోగా మిత్ర మండలికి చెందిన యోగా గురువులు వేలాదిగా విచ్చేసి సామూహిక యోగా కార్యక్రమంలో పాల్గొన్న వారిచే యోగాసనాలు వేయించారు. కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ ఆరోగ్యకర జీవన విధానం యోగ తోనే సాధ్యమన్నారు. నేటి నుండి ప్రారంభమయ్యే గ్రామ, వార్డు స్థాయిల యోగ శిక్షణ లో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిమాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యానికి యోగ మాత్రమే సమాధానమన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న వారికి ధన్యవాదాలు తెలిపారు. వాకింగ్ చేయలేని వారు ఇంట్లోనే వుంటూ యోగ సాధన ద్వారా ఆరోగ్యం కాపాడు కోవచ్చని సూచించారు. యోగాంధ్ర ద్వారా చంద్రబాబు నాయుడు ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సంకల్పం సాకారం చేయాలని ఆమె పిలుపు నిచ్చారు. యోగాంధ్ర లాంటి ఈవెంట్ల సందర్భాలలో మొక్కుబడిగా కాకుండా ప్రతి నిరంతర యోగ సాధన చేస్తూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని కోరారు. జిల్లాలో 8 లక్షలకు పైగా యోగాంధ్ర కార్యక్రమంలో రిజిస్టర్ కావడం ప్రజలలో ఆరోగ్యం పట్ల పెరుగుతున్న అవగాహనకు నిదర్శనమన్నారు. యోగాంధ్ర లాంటి ప్రజాహిత కార్యక్రమాల గురించి సచివాలయాల పరిధిలో గ్రామ నాయకుల సమన్వయంతో ప్రజలకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ అనూష, జిల్లా పర్యాటక శాఖా అధికారి ఉషశ్రీ, టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, ఇందుకూరుపేట, బుచ్చి రూరల్, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, బెజవాడ జగదీష్, గుత్తా శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణారెడ్డి, జనసేన నాయకులు గుడి హరికుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### 5వ తేదీన మొక్కలు నాటే కార్యక్రమం

## పెద్ద ఎత్తున చేపట్టండి

**టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల జూన్ 03సూర్య న్యూస్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5వ తేదీన పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి




సంబంధిత అధికారులను ఆదేశిం చారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమంపై అధికారులతో టెలికా న్ఫరెన్స్ నిర్వహించారు. జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, ఆర్డీఓలు, డిప్యూటీ సీఈఓ, మున్సిపల్ ఇంజనీర్లు, ఎంపిడిఓలు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు, జిల్లా అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక ప్రజా ప్రతినిధులను ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపిడిఓలు, స్పెషల్ ఆఫీసర్లను కలెక్టర్ ఆదేశించారు. 489 గ్రామ పంచాయతీల్లో ప్రతి గ్రామ పంచాయతీలో 200 నుండి 250 మొక్కల చొప్పున లక్ష మొక్కలను నాటాలన్నారు. ఐదు మున్సిపాలిటీల పరిధిల్లో 30వేల మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ప్రతి పాఠశాలకు 30 మొక్కల చొప్పున 1300 ప్రభుత్వ పాఠశాలల్లో 39 వేల మొక్కలను నాటేందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. 21 ప్రభుత్వ కళాశాలల ఆవరణంలో 50 మొక్కల చొప్పున వెయ్యి మొక్కలు నాటించేందుకు చర్యలు తీసుకోవాలని డీవీఈఓ ను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా సాంఘిక సంక్షేమం, మైనార్టీ సంక్షేమం, బీసీ సంక్షేమం, గిరిజన సంక్షేమ, రెసిడెన్షియల్ వసతి గృహాల్లో 5వేల మొక్కలు నాటేలా సంక్షేమ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమలు, కాలుష్య నియంత్రణ, మైనింగ్ శాఖలలో 15 వేల మొక్కలు నాటేలా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాల్లో 30 వేల మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని డ్వామా పిడిని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయం, హార్టికల్చర్, ఇరిగేషన్ తదితర అనుబంధ రంగాల్లో కెనాల్ బండ్స్, పొలాల గట్ల మీద మొక్కలు పెంచేలా చూడాలన్నారు. అటవీ సరిహద్దు ప్రాంతాల్లో 40 వేల మొక్కలు నాటేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ డిఎఫ్ఓ లను ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ ద్వారా హౌసింగ్ కాలనీలలో ప్రతి ఇంటి ముందు మొక్కలు నాటి 20వేల లక్ష్యాన్ని పూర్తి చేయాలని హౌసింగ్ పిడిని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్ తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో 10 వేల మొక్కలు నాటాలన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, నేషనల్ హైవే పరిధిలో ఉన్న వసతి గృహాల్లో 5 వేల మొక్కలు నాటాలన్నారు. అదే విధంగా అన్ని ప్రైవేటు పాఠశాలలు, కళాశాల ఆవరణలలో 75 వేల మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు జూన్ 03 సూర్య న్యూస్:** యోగా తో వేసి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, ఆరోగ్య, ఆనంద ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వంయోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు. మంగళవారం యోగాంధ్ర మాసోత్సవాల్లో








భాగంగా జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఓర్వకల్లు రాక్ గార్డెన్ వద్ద నిర్వహించిన యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు వెయ్యి మంది యోగభ్యాసకులు పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జూన్ 21 వ తేది నిర్వహిస్తున్న ప్రపంచ యోగా దినోత్సవంలో కర్నూలు జిల్లా లో 10 లక్షల మంది పాల్గొనే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. యోగాంధ్ర లో భాగంగా ఇప్పటికే మాస్టర్ ట్రైనర్లు, ట్రైనర్ లకు శిక్షణ కార్యక్రమాలు పూర్తయ్యాయన్నారు. ప్రస్తుతం గ్రామస్థాయి లో పోటీ కార్యక్రమాలు జరుగుతున్నా యన్నారు. ప్రసిద్ధి చెందిన పర్యాటక ప్రాంతాలలో యోగా నిర్వహించాలనే థీమ్ లో భాగంగా ఈరోజు ఓర్వకల్లు రాక్ గార్డెన్ వద్ద యోగా కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామన్నారు. జూన్ 12 వ తేదీన కొండారెడ్డి బురుజు వద్ద, జూన్ 18 వ తేదీన మంత్రాలయం లో యోగా కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా 5 వేల మంది పారిశుధ్య కార్మికులతో జూన్ 17వ తేదీన కర్నూలు లో యోగా కార్యక్రమం నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి రోజు యోగా చేయడం ద్వారా ఆరోగ్యం చాలా బాగుంటుందన్నారు. ప్రతి ఒకరు యోగా చేసి ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలనేది రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్ష అన్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొని జిల్లా లో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21 వ తేదీన వైజాగ్ లో నిర్వహించనున్న యోగా దినోత్సవం కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు పాల్గొంటున్నారన్నారు. ప్రతి రోజు కొంత సమయాన్ని యోగాకు కేటాయించడం ద్వారా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. యోగా గురించి దేశంలో ఉన్న ప్రజలందరికీ తెలియజేయాలి అందర్నీ యోగాలో భాగస్వామ్యులు చేయాలనే ఉద్దేశ్యంతోనే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్ర యోగా సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్, యోగా గురువులు ముని స్వామి, విజయ్ కుమార్ ఆధ్వర్యంలో యోగా ప్రోటోకాల్ ప్రకారం దాదాపు గంట సేపు యోగాసనాలు వేయించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ ముంతాజ్ బేగం, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, ఓర్వకల్లు పొదుపు ఐక్య సంఘం అధినేత విజయ భారతి, ఓర్వకల్లుఎంపిడిఓ శ్రీనివాసులు, తహసీల్దార్ సాగర్, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డా.ప్రసాద్, యోగాభ్యాసకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు

**దేవనకొండ జూన్ 03సూర్య న్యూస్:** మహనీయుల ఆశ్రయం ఉత్తమ మార్గాన నడుచుటకు ఉన్నత లక్ష్యానికి చేరుకోవడానికి







తోడ్పడి జీవితానికి చరితార్థం చేకూరుస్తుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ ఆధ్వర్యంలో దేవనకొండ మండలం తెర్నేకల్ గ్రామంలోని శ్రీ కొండ మాధవ స్వామి దేవస్థానం నందు ఐదు రోజుల ధార్మిక కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గ్రామ సర్పంచ్ యం. అరుణ్ కుమార్ మాట్లాడుతూ సమాజాన్ని ఐకమత్యంగా ఉంచి ధర్మ మార్గాన నడిపించేది ధార్మిక కార్యక్రమాలేనని ఇటువంటి కార్యక్రమాలు జనులందరూ ఆదరించాలని పిలుపునిచ్చారు. తదనంతరం ధార్మిక ప్రవచకులు బత్తల సుంకయ్య శ్రీమద్రామాయణంపై ప్రవచించారు. స్థానిక భజన మండలి చేసిన భజనలు భక్తులను తన్మయపరిచినది. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ బూడిదిన్నె మధు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.టీ.సీ. ఎన్. శ్రీనివాసులు, ఆలయ ధర్మకర్త కొండగేరి శ్రీరాములు, బోయ చెన్నప్ప, సగర సంగం అధ్యక్షులు గడ్డం నాగరాజు, భజన మండలి అధ్యక్షులు కె. మురళి, మాల రాజు, మొండి పెద్ద మాదన్న, మూకి నాగేంద్ర, పూజారి మాదన్న, మాల పెద్దయ్య, మూలింటి మాదన్న, గుర్రాల లక్ష్మన్న పాల్గొన్నారు. వడ్డె తిమ్మప్ప, దుమ్ము హనుమంతు, శ్రీ శివయోగి సిద్ధరంగ లింగేశ్వర శివాచార్య స్వామి శిష్య బృందంతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.